శ్రీరస్తు.

పరశురామపంతులు లింగమూర్తిగారివలన

సీతారామాంజనేయసంవాదమను

ఇది

ముముక్షాపేక్షుల కత్యంతోపయుక్తంబగునటుల

లేఖకప్రమాదాదిదోషంబులులేకుండ

పరిష్కరించి

అబ్బరాజు - వెంకట్రాయలుగారి

సర్వవిలక్షణ విద్యావిలాస ముద్రాక్షరశాలయందు

మాదిరెడ్డి - శేషాచలనాయనివారివలన

ప్రచురింపఁబడియె.

౧౮౭౩ సం॥ సెప్టంబరునెల



శ్రీరస్తు.



సీతారామాంజనేయసంవాదము.



ప్రథమాశ్వాసము.

శ్రీమద్దివ్యనిజాంఘ్రిపద్మములుసంసేవింపుచుఁ భక్తిచే । [illegible]మం తుండగుహాంజనేయునినసద్దేహేంద్రియాతీతచి । ద్వ్యోమానందుఁడ* నీవ నేననికృపఁ బోధించుశ్రీజానకీ। రామబ్రహ్మము నంతరంగమున నారాధింతునశ్రాంతముఁ॥ సీ॥ తనరజోగుణముచేఁదనరంగనేదేవిగల్పించునఖిలలోకములనెల్లఁ। దనసత్వగుణముచేనొనరంగనేకొమ్మపోషించునీసర్వభూతములను। దనతమోగుణముచేదగనేవధూమణిజగములనెల్లసంక్షయముఁ జేయుఁ। దాశుద్ధసత్వప్రధానయైయేరామవామాంకముననజస్రమువసించు। నట్టిభువనైకమాతదయాసమేత। సద్గుణవ్రాతనిర్మలస్వాంతపూత। భక్తజనమానసోద్యానపారిజాత। సీతకరుణించిమమ్మురక్షించుగాత॥ సీ॥ తతశుద్ధసత్వప్రధానవిగ్రహులనిమ్ములరజస్సత్వతమోగుణకుల। స్వసుధర్మశృంగారవైరాగ్యవేషులవిశ్వోద్భవస్థితివిలయకరులఁ। దప్తకాంచననీరధరచంద్రవర్ణులశుభకమండలుచక్రశూలధరుల। ఘనసత్యవైకుంఠకైలాసవాసులవరహంసఖగవృషవాహనులును। షడ్గుణైశ్వర్యయుతులభాషావధూప్రసన్నమంగళదేవతాసర్వమంగ। ళాదిపతులసాక్షాత్పరమాత్మమయుల। బ్రహ్మవిష్ణుమహేశులబ్రస్తుతిరతు॥ శా॥ బ్రహ్మాండంబుసృజింపఁ బెంపసమయింపంజాలుసామర్థ్యముల్ । బ్రహ్మోపేంద్రనగేంద్రచాపులకుసంపాదింపుచున్వారికిఁ। బ్రహ్మాత్మైక్యవివేకమిచ్చుచునుసంభావింపుచుంబ్రోచునా। బ్రాహ్మీమంగళదేవతాగిరిజలంబ్రార్థింతునశ్రాంతముఁ॥ క॥ వరవిశ్వోద్గతిహేతువు। పరముఁడుపురుషుండుప్రకృతిబ్రహ్మముపరమే। శ్వరుఁడంచుఁదజ్ఞులెవ్వని। బరికింపుదుద్గణాధిపతినర్చింతుఁ॥ మ॥ తనరంగాయముచేతరామచరణద్వంద్వైక్యదాస్యంబుహెచ్చిసభక్తిందగువాక్కుచేననిశమున్శ్రీరామనామప్రకీర్తనముంజిత్తముచేతరామపరతత్త్వధ్యానముంజేయుశ్రీ। హనుమంతున్మము

---

* నీవ నేన నెడుపాఠమందు నేననీవని యొకపాఠముగలదు.

పాశ్రయింతుమదభీష్టార్థంబుసిద్ధింపఁగన్॥క॥ఆశయమద్బాల్యంబున। గౌరవ
మునఁజిత్తశుద్ధికరముగనాకుం। దారకయోగము దెలిపిన। నారాయణగురు
వులనుమనంబునఁగొలుతున్॥సీ॥ ఘనపాపములుమాపఁదనుతాపముసుబాపఁ
దనరూపమునుజూపఁదనరువానిఁ। దనకాయమునుద్రోయఁబెనుమాయనొ
గిమాయముగజేయగురిడాయఁదగినవాని। మునుకారణశరీరమును జీరనవి
కారవరకారణము జేరఁబరగువానిఁ। దనయందుఁజగమందుఁ దాఁబొందుగా
నొందుచెలువొందివిందుగాఁదెలియువాని। నిగమనిగదితసుగుణములగణి
తముగఁ। మిగులనిగుడఁగసగుణుఁడై యగుణుఁడగుచుఁ। బగలురేయనకొక
రీతినెగడువాని। శ్రీమహాదేవగురునిభజింతునెపుడు॥శా॥ లోకాలోకపరీత
భూచరమహాలోకోపకారంబుగ। శ్రీకల్యాణకరోరుకావ్యచయముల్సిద్ధంబు
గావించుచు। శ్లోకుల్పుణ్యమతుల్జగద్గురువులై శోభిల్లుచున్నట్టివాల్మీకివ్యాస
మయూరబాణకవికాళీదాసులంగొల్చెదన్॥గీ॥ మహితగురులఘువర్ణధర్మ
ములునియమములుగలితకర్తృకర్మక్రియలునుదెలిసి। నామరూపావ్యయవి
లక్షణంబులాత్మ। నెఱిఁగినకవీశ్వరుండెకవీశ్వరుండు॥ అటుగావున॥ఉ॥నన్న
యభట్టునాంధ్రకవినాథునిఁదిక్కనసోమయాజినిం। బన్నగసోమసత్కవి
నిభాస్కరబమ్మెరపోతరాజులన్। మున్నుప్రసిద్ధిగాంచుకవిముఖ్యులనందర
నెమ్మనంబులో। నన్నినమస్కరించెదనభీష్టఫలాప్తిదనర్చునట్లుగాన్॥క॥శుద్ధ
పదయుక్తిదొఱఁగియ। బద్ధమునునిబద్ధిగానిబద్ధిమహా। బద్ధముగాఁగనుకుకవు
ల। నౌద్ధత్యముమానుకొరకునభినందింతున్॥మ॥ గరిమన్స్వర్ణమనేకభూషణ
ములై కన్పట్టుచందంబునం। బరమాత్ముండఖిలప్రపంచమయుఁడై భాసిల్లున
ట్లొట్టచే। సురసిద్ధోరగయక్షకిన్నరనరస్తోమాదిశశ్వచ్చరా। చరరూపోజ్జ్వ
లసర్వభూతములకున్ సద్భక్తితోమ్రొక్కెదన్॥వ॥అనియిష్టదేవతాప్రార్థ
నంబునుసద్గురుకీర్తనంబును సంస్కృతాంధ్రసత్కవిస్తోత్రంబునుగావించి
యేనుముముక్షుజనహితంబును సంసారసాగరోత్తారకంబును దారకసాం
ఖ్యామనస్కాత్మకంబున్జీవబ్రహ్మైక్యసాక్షాత్కార సాధారణకారణంబును
నైనరాజయోగంబంతయునొక్కప్రబంధంబుగారచియింపనిశ్చయించిప
రమైకాంతంబునశ్రీగురుమంత్రదేవతాతత్త్వాత్మానుసంధానంబుసేయుచు
న్నసమయంబున॥

ప్రబంధహేతువు.

సీ॥ కమనీయపరదివ్యకాంచనచేలంబు గాషాయవస్త్రంబుగాధరించి। చాపబాణంబులు చంచత్కమండలుదండములఁ గాఁగహస్తములఁబూని। రమణీయరత్నహారంబురుద్రాక్షమాలికగాఁగళంబునలీలఁదాల్చి। సీతావధూటిని శ్రీరాజయోగాహ్వయాధ్యాత్మవిద్యగాననవధరించి। ప్రేమమీరంగ శ్రీరామరామరామ। యనుచుఁదనపేరుసుడువుచునద్భుతముగ। శ్రీమహాదేవగురుఁడైనరామవిభుఁడు। గరుణతోఁడుత నెదురసాక్షాత్కరించె॥ వ॥ ఇట్లుశిష్యవాత్సల్యంబున సాక్షాత్కరించిమదీయదీర్ఘ దండనమస్కారంబులుచతుర్విధపురుషార్థప్రదచతురక్షర సమన్వితనారాయణనామస్మరణపూర్వకంబుగానంగీకరించికలకలనవ్వుచుశరీరత్రయవిలక్షణావస్థాత్రయసాక్షిపంచకోశవ్యతిరిక్తసచ్చిదానంద స్వరూపప్రత్యగాత్ముండవైననీవసత్యజ్ఞానానందస్వరూపపరమాత్ముండనయిననేనుసత్యజ్ఞానానందస్వరూప పరమాత్ముండయిననేనసచ్చిదానంద స్వరూపప్రత్యగాత్ముండవైననీవనిసర్వోపనిషత్సారభూతార్థంబయిన పరమతత్వరహస్యార్థంబుపదేశించి యీయభేదవిజ్ఞానదృష్టిచేతనిరంతరంబు నన్నవలోకించుచు జీవన్ముక్తిసుఖంబనుభవింపుము ప్రారబ్ధభోగావసానసమయంబునఘటాకాశంబుమహాకాశంబునంగలసినవిధంబుననాయందువిదేహకైవల్యంబు నొందెదు సందేహంబులేదనియాజ్ఞాపించి యిప్పుడీవుబ్రహ్మాండపురాణంబునం దధ్యాత్మరామాయణంబుమామహేశ్వరసంవాదరూపంబై యొప్పునందు శ్రీరామహృదయంబనునితిహాసంబుసీతారామాంజనేయ సంవాదంబునంబ్రవర్తిల్లునదిసంక్షేపరూపంబునగావున నయ్యర్థంబువిస్తరించియొక్క ప్రబంధంబుగారచియించి నాపేరనంకితంబుసేయుము సర్వపాపవినిర్ముక్తుండవై కృతార్థుండవయ్యెదవనియానతిచ్చితిరోహితుం డయ్యెనంతట మేల్కాంచిపరమానందభరితాంతఃకరణుండనై॥ శా॥ శ్రీవిశ్వేశ్వరపార్వతీప్రియదమున్ శ్రీజానకీరామవా। క్యావిర్భూతమమారుతాత్మజసుబోధ్యంబై తగన్ శ్రీమహాదేవాచార్యవరాంకితంబుగనుధాత్రిన్ రాజయోగంబుసం। భావింపన్రచియింపఁగల్గెనికసాభాగ్యంబుసామాన్యమే॥ క॥ దివ్యముభవ్యంబగుమ। త్కావ్యముసంతతముమోక్షకాములచే శ్రో।తవ్యమువక్తవ్యముమం। తవ్యముభావ్యమునుగీతిన్ లవ్యముగా

సే॥ వ॥ అనివిచారించి సంతోషభరితచిత్తుండనై మదీయాచార్యపరంపరావతారంబు నభివర్ణించెద॥

—* గురుపరంపరాభివర్ణనము. *—

శా॥ సత్తామాత్రుఁడు నిర్విశేషుఁడు తనూసర్వేంద్రియప్రాణహృ। చ్చిత్తాహంకృతిధీప్రకాశకుఁడు సచ్చిత్తోషకాయుండు వి। ద్వత్తాపాంధతమఃప్రదీపము యుడాత్మస్వామి భాసిల్లె శ్రీ। దత్తాత్రేయగురుండనంగ జగదంతర్యామినైము న్నిలన్॥ క॥ ఆదత్తాత్రేయగురు। శ్రీదివ్యపదారవింద* సేవాదిశ్రీమోదుఁడు ప్రత్యక్షప్ర। హ్లాదుండన శ్రీజనార్దనాహ్వయుఁడొప్పున్॥ మ॥ తనసౌశీల్యము శాస్త్రచింతనము నాత్మజ్ఞానముం జూచి హె। చ్చినకూర్మిన్ నిజదివ్యరూపములలో శ్రీభారతీమోక్షకా। మిను లేతెంచి యహర్నిశంబు దను నెమ్మిం గొల్వఁగా శ్రీజనా। ర్దనయోగీశ్వరుఁడొప్పె నెల్లడ నవిద్యాధ్వాంతమార్తాండుఁడై॥ తే-గీ॥ ఆజనార్దనగురునకత్యద్భుతముగ। శ్రీమదేకోగురుస్వామి శిష్యుఁడయ్యె। మును వశిష్ఠమహామునీంద్రునకు నధిక। దాశరథి భక్తుఁడయిన చందంబు దనర॥ సీ॥ తనదు వైరాగ్యంబుఁ గనుఁగొని సిగ్గుచే సనకాదిమునులజు వెనుకనొందుగఁ। దనదు సద్భక్తిచే తమ గట్టువడి యింట శ్రీకృష్ణుఁడాత్మీయసేవ జేయఁ। దనదు విజ్ఞానతీర్థమునందుఁ గ్రుంకుచు గంగాదినదులెల్ల గంతులిడఁగ। దనదుపూర్ణాత్మసంతతసమాధినిఁ జూచి ప్రహ్లాదుఁడాశ్చర్యపరత నొంద। స్వకృతగీతాదిశాస్త్రభాష్యంబులెల్ల। వేదతుల్యంబులై ధాత్రి వెలయుచుండ। వామదేవశుకార్జునవ్యాసభీష్మ। సదృశుఁడేకోజనార్దనస్వామి వెలసె॥ క॥ ధరలో నారాయణునకు। నరుగతి నేకోజనార్దనస్వామికి శ్రీ। నరహరిమహేశగురుఁడ। చ్చెరువుగ సద్భక్తి మెఱయ శిష్యుండయ్యెన్॥ చ॥ అతఁడు సమస్తభూతబహిరంతరనావృతబోధమూర్తియై। వితతసమాధిసుండు నెడ వేల్పులు సూచి యితండు దొల్లియూ। శతధృతియో రమావరుఁడో శంకరుఁడో శుకుఁడో యటంచు న। ద్భుతమును బొందుచుండఁ బరిపూర్ణత నొప్పె ధరాతలంబునన్॥ క॥ ఆనరహరిసద్గురునకు। శ్రీనాగోరామగురుఁడు శిష్యుండై వి। జ్ఞానంబున బ్రత్యక్ష। శ్రీనారాయణుడనం బ్రసిద్ధి వహించెన్॥ శా॥ రాజన్మార్తుల తోఁడఁ బెంపెసఁగు వైరాగ్యోపరత్యాళులుం। దేజంబొప్పసహాయ్యనై మెఱి

---

* సేవాదిశ్రీయనుస్థలమునందు సేవానిధిశ్రీయని వేఱొక పాఠము గలదు.

యసద్దివ్యప్రబోధస్ఫుర। ద్రాజాన్యన్వరియించి మోక్షసుఖ సామ్రాజ్యంబు లో నొప్పెనా। గోపీరామగురుండు పండితులు గోర్కులఁ దీఱ సేవింపఁగన్॥ క॥ ఆనాగోరామునకున్। శ్రీనారాయణునకజుని చెలువునభక్తుం। డై నెగడె నెల్లదిక్కులఁ। గోనేరుగురుండు తత్త్వకోవిదుఁడగుచున్॥ శా॥ ఆకాశీతలశేతుమధ్యకలితజ్యాధీశ్వరోద్యచ్ఛిరశ్శ్రీకోటీరమణిప్రభాచిత నిజాంఘ్రిద్వంద్వపంకేరుహుండాకాశాదిసమస్తతత్త్వసముదాయాతీతవిశ్వేశుఁడై। శ్రీకోనేరుగురుండు మోక్షవరలక్ష్మీకాంతుఁడై రంజిలెన్ ॥ శా॥ ఆకోనేరుగురూత్తముం గొలిచి దివ్యాధ్యాత్మయోగంబుదా। శ్రీకల్యాణగుణప్రసిద్ధుఁడగుచున్ శ్రీమన్మహాదేవలో। కైకాచార్యుఁడు సంగ్రహించె నతిసౌఖ్యంబొప్ప సాందీపునిన్। శ్రీకృష్ణుండు భజించి విద్యలొనరం జేకొన్న చందంబునన్॥ సీ॥ అఖిలభూతంబులనాడించు మాయను సొంపుగా నెవ్వఁడాడింపుచుండు। గురుజనంబులకెల్ల గురువులై తగు హరిహరులకెవ్వఁడు గురువగుచునుండు। వివిధలోకంబుల వెలుఁగించు వెలుఁగులమించి యెవ్వఁడు వెలుఁగించుచుండుఁ। బ్రహ్మవులకెల్లసత్ప్రభువైనబ్రహ్మకుఁ బ్రభుఁడౌచు నెవ్వఁడుపరగుచుండు। సగుణనిర్గుణరూపుఁడై నెగడుచుండు। నమ్మహాదేవగురువరునభినుతింప। సకలనిగమాగమాంతశాస్త్రంబులోప। వనఁగమము బోంట్లకునుతింపసలవియగునె॥ గీ॥ అమ్మహాదేవగురుచరణారవింద। పరపరాగాంశభజనతత్పరుఁడఁ బరశు। రామవంతులకులజాతరామమంత్రి। మాళికీవమ్మాంబికప్రియాత్మజు

—* షష్ఠ్యంతములు. *—

డనేను॥ క॥ శ్రీరామనామమంత్రా। కారునకునసంగనిర్వికారునకు మహా। కారుణ్యకునిజితాహం। కారునకజ్ఞానభూమికాదూరునకున్॥ క॥ ధీరునకుభక్తజనమం। దారునకునిరంతరాత్మ్యదారునకునిరా। ధారునకుసకలజగదా। ధారునకునవాద్యఖండితశరీరునకున్॥ క॥ వ్యాపకునకుఁద్రిశరీరా। లేపకునకునిజాత్మావలేపకునకుధీ। దీపకునకుసచ్చిత్సుఖ। రూపకునకనంతవిశ్వరూపాత్మునకున్॥ క॥ శ్రీమదత్త్రాత్రేయమ। హామునిసదృశునకుశ్రీమహాదేవగురు। స్వామికిఁదనసర్వాంత। ర్యామికిఁ జ్ఞానభూమికారామునకున్॥ వ॥ సమర్పితంబుగానా యొనర్పంబూనిన శ్రీసీతారామాంజనేయసంవాదంబను వేదాంతగ్రంథంబునకుఁ గథాప్రారంభంబు పెట్టిదనిన॥ క॥ శ్రీసుఖదశాద్గసత్యా। హ్యాసము శివ

కైలాసపర్వతాభివర్ణనము.

పార్వతీనివాసముసుమహో। భాసమనాభాసమ్ముకై। లాసముదనరారుఁజిద్విలాసంబగుచున్॥వ॥ అదిమరియునాదిమధ్యాంత విహీనంబును స్వజాతీయవిజాతీయస్వగతభేదశూన్యంబును నిత్యాపరోక్షస్వప్రకాశాప హసితానంతకోటిసూర్యచంద్రానలాలోకంబును వేదశాస్త్రపురాణేతిహాసాగమాగమ్యంబును బహువిధవర్ణధర్మ కర్మ గుణనామరూపవికార శక్తివిరహితంబును బ్రహ్మేంద్రాద్యమరాసురోరగ గరుడగంధర్వకిన్నరకింపురుషసిద్ధసాధ్యవిద్యాధరచారణాప్సరోయక్షగుహ్యకభూతఖేచరదేవర్షిబ్రహ్మర్షీశ్వరయోగీశ్వరమునీశ్వరయతీశ్వరకవీశ్వరాద్యుపాస్యంబును నిత్యనిర్గుణనిర్వికల్పనిర్వికారనిరాకారనిరంజననిర్విషయాతీంద్రియావాఙ్మనసగోచరాప్రమేయశుద్ధబుద్ధముక్తకేవలాఖండసచ్చిదానంద మయంబునైనతురీయాతీతపరతత్వకైలాసంబుననవ్యక్తమహదాదిసప్తావరణపరివేష్టితంబును చతుర్దశలోకకందరసుందరంబును సార్వభౌమాదిహిరణ్యగర్భాంతానందగండశైలభాసురంబును భానుసోమనక్షత్రతారాగ్రహ పావకసౌదామన్యాదివివిధతేజోరత్నశర్కరిలంబును ప్రవిమలవైరాగ్యోపరత్యేకాంతాత్యంతముముక్షుతాధిత్యకాధ్యాత్మానందజీవాభిషిక్తనిర్మలనిశ్చలతాకలికాకతఫలితనిష్కామకర్మోపాసనాయాగయోగజపతపస్సత్యశౌచ దయాశీలవ్రతదానాదినానావిధానోక్తహైమోద్యానవిరాజితంబును బుష్పోపేత నిగమాగమాంకల్పలతావిలసితంబును షడ్విధసమాధిసౌధవిభ్రాజితంబును బరమాధ్యాత్మవిద్యానందజలాభిషిక్తనిర్మలచిత్తవృత్త్యంగణశమదమోపరతితితీక్షాశ్రద్ధాసమాధానామానిత్వాదంభిత్వాదికల్యాణగుణమణిగణరంగవల్లీప్రకాశితంబును నిరతిశయకైవల్యభాండాగారశోభితంబును ఫలకాంక్షాభావస్వభావనియతకర్మాచరణచిత్తశుద్ధిసర్వకర్మపరిత్యాగగురుభక్తివేదాంతశ్రవణమనననిదిధ్యాసనజ్ఞానాదిసోపానసమన్వితవిజ్ఞానరాజమార్గలలితంబును పంచాక్షరీమహామంత్రమాణిక్యతోరణాలంకృతంబును ప్రణవనాదమంగళవాద్యరవపూరితంబుననగు తురీయమహాస్థాన మంటపాంతరంబునసర్వోపనిషత్సారభూతబ్రహ్మాత్మైకదర్శనరూపోంకారసింహాసనాసీనుండై శుద్ధసత్వప్రధానమాయామయదివ్యశోభనవిగ్రహుండును సర్వజ్ఞత్వస

ర్వేశ్వరత్వసర్వాంతర్యామిత్వసర్వస్రష్టృత్వసర్వరక్షకత్వసర్వసంహారక
త్వాద్యగసమగ్రమగుణపరిగ్రహుండును సత్యజ్ఞానానందస్వరూపకుండును
సర్వవ్యాపకుండును దేవదేవుండుననగు శ్రీమహాదేవుండు మూర్తిమంతంబు
లై చతుర్వింశతితత్త్వంబులును నిచ్ఛాజ్ఞానక్రియాదిశక్తులును హృషీకేశ్వ
రవాణీశ్వరసురేశ్వర నందికేశ్వర భృంగీశ్వరవిఘ్నేశ్వర కుమారాది ప్రమ
థగణాధీశ్వరులును బ్రాహ్మీమాహేశ్వర్యాదిసప్తమాతృకలును స్వసాన్ని
ధ్యంబున నిజకరుణాకటాక్షవీక్షణంబు నపేక్షించి కొలువ స్వస్వరూపావ
లోకనంబు జేయుచు నాత్మారాముండై యున్నసమయంబునఁ దదీయ వా
మార్ధశరీరిణియుఁ బరాపరప్రకృతిస్వరూపిణియు నిఖిలజగదుపాదాన కారణ
భూతయు నఖిలలోకైకమాతయుఁ ద్రిభువనగేహినియు విశ్వమోహినియు
ధీముఖజ్ఞానవిజ్ఞానలోచనయు విషయవిరక్త్యధరయు విచారమందస్మితయు
నిర్మమతానిరహంతాస్తనియు యోగబోధస్తనియు సందేహమధ్యయు సంసా
రచక్రనాభియు రాగద్వేషజఘనయుఁ గామలోభోరుయుగళయు గామలో
భోరుయుగళయు సంకల్పవికల్పచరణయు కాలానుగతకర్మయానయు వేదా
న్తవిద్యావ్యసనవసనోపరతికంచుకధారిణియు రజస్సత్త్వతమోగుణగ్రంథినీవి
బంధకంచుకబంధవేణీబంధసురుచిరయు ఫలత్యాగపూర్వకవర్ణాశ్రమోచిత
ధర్మానుష్ఠానేశ్వరప్రణిధానాచార్యోపాసనేంద్రియాత్మవినిగ్రహస్థితప్రజ్ఞ
త్వాదిసాత్త్వికగుణభూషణాలంకారిణియు శుద్ధవాసనావాసితయు నిత్యాన
పాయినియు దేవీదేవియు ననగు శ్రీమహాదేవి యతిప్రీతిపూర్వకంబుగా జతుర్వి
ధశుశ్రూషలు గావించుచు సేవించుచు బూజించుచు భావించుచు నమస్క
రించుచు నారాధించిన బ్రసన్నుండయి మెచ్చి నీకు నెయ్యదియభీష్టం బిచ్చెద
నడుగుమనిన సంతోషభరితచిత్తయై యమ్మత్తకాశిని చిరునవ్వు నవ్వుచు నిట్ల
నియె॥ గీ॥ ప్రాణనాథ నన్ను పతిని గొల్చుటకంటె వేరె పనులు గలవె చారుమ
తికి గాన నీదు సేవ గావించుటయ కాని యొండుకోర్కి లేదఖండమూర్తి॥ గీ॥ అ
యిన నీకభీష్టమడుగుమిచ్చెదమని యానతిచ్చితిరి మహాత్మ యిప్పుడు గాన నా
కు నెల్లజనులకు మేలు గలుగ నొకటి యడుగ వలసె ననఘ॥ క॥ నిఖిలకలుష
సంక్షయకర మఖిలాభీష్టప్రదంబు ననంతావ్యయ చిత్సుఖదము జగదధిపత్యభిము

శివుఁడు పార్వతీదేవికి రామనామప్రభావంబు దెలుపుట.

ఖకరమగు మంత్రరాజము గృపఁ జెప్పుడా॥ గీ॥ అనిన విని నవ్వి గిరిజకిట్లని యొం

భుజమునఁగరానిరహస్యార్థమడిగితీవు దగనదిమదియునిక్షేపమగుపదార్థమైన। నె
ఱిగింతునీకు నెయ్యంబుతోడ గీ॥ శ్రీమనోరామ శ్రీరామ రామ రామ। యనుచు
రనియిన్తురామునియన్దురామనామము వరాననసహస్రనామతుల్య। మట్లుగా
వునదినీవవధరింపు॥క॥ఆదిపరబ్రహ్మప్రతిపాదకమత్యంతపరమపావనమమ్ము
మా।యీదివ్యమంత్రరాజము। మోదితధర్మార్థకామమోక్షప్రదముఁ॥సత్యజ్ఞా
నానందప్రత్యగభిన్నాత్మనందుబ్రహ్మాదిబుధుల్ ।నిత్యమురమింపుచుండఁగ।
గ్యాత్యాయని రామపదముఁగలిగెబరునకుఁ॥ తే-గీ॥ రామపదవాచ్యుడాదినారా
యణుండె।యతనికినినాకు భేదమింతైనఁగలుగ దద్వయబ్రహ్మమయులమట్లు
గుటవలన। నింతినాయందనేనురమింతునెపుడు ॥ తే-గీ। రామతారకపావన
రామనామ । మెంతపాపంబునడఁగించునంతయఘము । శ్వపచుఁడైననుజే
యఁగాఁజాలఁడనఁగఁ। దత్ప్రభావంబునెన్నంగఁదరమెనాకు॥ క॥ ఈరేడుజ
గములందును । నారీమణివిమలరామనామము చేతం । జీరఁబడనిఘనదుర్భర।
ఘోరమహాఘంబులేదుకోరిపెదకినఁ॥ తే-గీ॥ బ్రహ్మహత్యాయుతముమద్య
పానదశశ। తమునుగుర్వంగనాకోటిగమనదరిత। మపరిమితిహేమచౌర్యం
బులనవరతము। రామనామాభిహతములోరాజవదన॥సీ॥ బ్రహ్మహత్యాఖ్య
పాపతమోర్కబింబంబుమధుపానదోషాభ్రమారుతంబుఁ। దపనీయచౌర్య
పాతకశైలభిదురంబుగురువధూగమననాఘకుంభిహరియ । జననీపితృభ్రా
తృవనితార్భకాచార్యగోవధారణ్యోరుదావవహ్ని । పరసతీసంగమపరధన
హరణాదిఘోర పంకోరగక్రూరబర్హి । యనృతభాషణవల్లీమహోలవిత్ర।
మార్యదూషణపంకేరుహద్విపేంద్ర । మఖిలకలుషాంబునిధిబడబానలంబు।
రామనామంబుహేమశైలరాజతనయ॥ తే-గీ॥ రమణియవశముచేనైనరామ
నామ। మమరఁగీర్తింపఁబడుచుండనఖిలపాతకములచేఁద్వఁబడుసుమ్ముసు
మతియపుడె।సింహమతిభీతిమృగములచేతఁబోలె॥తే-గీ॥అనవరతరామనామ
కీర్తనపరుండు। వెనుకటియఘంబులఁదలంచి వెఱువవలదు। ఘనతనేనుఁగు
నెక్కికుక్కలనుగాంచి। భయపడఁగనేలమనుజుఁడోపంకజాక్షి॥ క॥ఇలలోన
రామనామము । సులభంబై వెలుఁగుచుండఁజులుకగఁబలుకం। గలనాలుకగ
లుఁగఁగఁ। బ్బులుమిన్నకనరకములనుజొంచెదరకటా ॥ ఉ॥ ప్రాపుగరామ
నామమునిరంతరమున్భజియించువారికిం। బాపములేదటంచుఁబెనుపాములను
బట్టఁగవచ్చునగ్నిసం । దీపితలోహఖండమునతిత్వరితంబుగ్రమింగవచ్చుబు।

ల్కోపముఁబెంచుపెద్దపులికోఁలుదియ్యఁగవచ్చునిద్ధరన్ ॥ క॥ ఏపాపమునైనఁదగం । బాపఁగలదు రామనామభజనపరులకుం । బాపముగలదే విపులునకు మహాపాతకియఘమునడఁపనది యోపదిలన్ ॥ సీ ॥ ద్విజవరేణ్యులకునువిప్రశ్రోత్రియులకు యోగీశ్వరులకునుయతీశ్వరులకు । భక్తివైరాగ్యసంపద్విశిష్టులకునేకాంతవాసులకు వేదాంతులకును । చండాలపుల్కసశ్వపచకంకకిరాతశబర హూణాంగనాసంగతులకు । బ్రహ్మహత్యాసురాపాన హేమస్తేయగురుసతీసంగమకరవరులకు । సుందరీక్షత్రియోరవ్యశూద్రులకును । మఱియును నానావిధానేకమానవులకుఁ । బరమపావనమైశుభప్రదమునైన । రామనామంబు శరణంబు రాజవదన॥ చ॥ కనదురురామనామమునకంటెఘనంబగుపావనాశసాధనమునిరంతరేష్టఫలదాయకమై నవిశేషకారణం । బునుమరిలేదులోకములమూఢులెఱుంగరుదానినాశ్రయిం । చినసకలార్థసంపదలుచేకుఱుసిద్ధముశైలనందనా॥ తే- గీ॥ అబలశ్రీరామరామరామాఖ్యమంత్ర । మీప్సితంబులనర్థులకిచ్చుచుండఁ । గాంచినెఱిసిగ్గువడుచుండుఁగల్పతరువు । కామధేనువునలఘుచింతామణియును ॥ సీ॥ ధర్మార్థులకుసర్వధర్మంబులొసగూర్చునర్థార్థులకుఁ జేయునర్థములను । గామార్థులకునెల్లకామంబులొసఁగుముముక్షార్థులకిచ్చునాత్మజులను । శ్రీధృతిర్కీర్తియశశ్రేయస్సుఖక్షమావిద్యార్థులకువాని వెలయనిచ్చు । ఛత్రచామరగజాశ్వప్రభుత్వాదులకవియసంపాదించునవరతముఁ । జంద్రసూర్యాలయములనుస్వర్గలోక । సత్యవైకుంఠకైలాససదనములను । గోరువారలకవియుఁజేకూఱఁజేయు । రామనామంబువిలసిల్లి రాజవదన॥ వ॥అదియునుంగాక॥ సీ॥ నిఖిలరోగంబులనిమూలముగఁజేయుభవభయంబులనెల్లఁబాఱఁదోలు । బంధనంబులఁబట్టిపంచలుగాపించు నెలయునాపదలనునులిమివేచు । శాత్రవవిజయంబుసతతంబుసమకూర్చుఁదూలించు బహువిధదుఃఖములను । దలఁజూపకుండఁజేయును శోకములనుదోలఁగించుసకలశుభంబులసంగ్రహించుఁ । బరమపావనమంగళప్రదముగాన।గలితధర్మార్థకామమోక్షములలోన।నెసఁగుభక్తులకొసఁగనిపెద్దలేదు। ఏమిచెప్పుదుశ్రీరామనామమహిమ॥క॥అచ్చటనెసరస్వతియును।నచ్చటభాగీరథియును యమునానదియు।నచ్చటసమస్తతీర్థము।లెచ్చటశ్రీరామనామమెప్పుడువలుకున్॥గీ॥తవిలిశ్రీరామనామసుధారసంబు।నపృత్తులైగ్రోలుభక్తులమృతమేల్లు।నమరనమృతార్థనసులచేతనదిమెమిగులు॥గోరఁబడుచుణ్ణినాపునవార్తిజాంతకి॥గీ॥కోరికమను గానసుమనుష్యుచేరువాండి.చేరినసత్యాత్మనిచెనసజేరినట్లు.

తన్నెరుఁగకదనపేరుదడవినంతగరుణచేరాముఁడపుడెసాక్షాత్కరించు॥సువృ
త్తము॥ రామరామరామరామరామరామయంచుశ్రీ।రామరామరామరామ
రామరామయంచుశ్రీ। రామరామరామరామరామరామయంచుఁద। న్నా
మకీర్తనంబుఁజేసినంగలుంగుమోక్షముఁ॥ క॥ నిరతంబురామనామ। స్మరణం
బునకంటెమోక్షసాధనమితరం।బరయంగలేదుధరలోఁ। బరమసులభమైన
యుసదుపాయంబబలా॥ వ॥ అనియిట్లుశ్రీరామమంత్రంబునుదత్ప్రభావంబును
నుపదేశించిననాకర్ణించిపరమానందభరితస్వాంతయై యక్కాంతామణి
యత్యంతభక్తిపూర్వకంబుగాననేక ప్రమాణంబులాచరించి వినుతించిస్వా
మీతన్మంత్రాధిష్ఠానదేవతాశ్రీరామతత్త్వస్వరూపంబెట్టిది యెఱింగింపుండ
నిననొక్కింతవిచారించిశ్రీరామహృదయంబనుపరమేతిహాసంబుగలదందు
శ్రీరామతత్త్వంబతివిస్పష్టంబుగావిలసిల్లునది యతిరహస్యంబుగావుననెవ్వారి
కిగోచరంబుగాకుండునదియేనుదెలియంజెప్పెదవినుమనిశ్రీమహాదేవుండప్పా

రామాయణకథాసూచన.

ర్వతీదేవికిట్లనియె॥ సీ॥ఆదినారాయణుండార్తరక్షణపరాయణుఁడులోకోప
కారార్థముగను। శ్రీరామచంద్రుఁడై క్షితిపై నవతరించి ప్రేమతోసీతను
బెండ్లియాడి। సాకేతపురమునసంభ్రమించుచునుండిజగములరక్షింపజనని
వరము । జనకునివాక్యంబుసమకూర్పఁ జెల్లింపఁదమ్ముఁడుభార్యయుదానుఁగూ
డి। తాపసులవేషములుదాల్చితాల్మిమీఱ । దండకారణ్యభూములఁదగఁజరిం
చి । సకలరాక్షసగణములసంహరించి । యరిగిసీతానిమిత్తమై యంతమీఁద॥
మ॥రణభూమిందగరావణాసురునిపుత్రభ్రాతృబంధూరువా । రణగంధర్వాశ
తాంగయుక్తముగశస్త్రశ్రేణిచేఁద్రుంచిల।క్ష్మణసుగ్రీవహనుమదాదియుతు
డై కాంక్షించిసీతావధూ । మణితోవచ్చెనయోధ్యకార్యులు నుతింపంబుష్ప
కారూఢుఁడై ॥తే-గీ॥ఇట్లరుగుదెంచిరాముఁడుహితపురోహి।తార్యబాంధవ
సచివభృత్యప్రభృతులు । ననుజులునుగొల్వసక్తుఁడై జనకజాభి। యుక్తుఁడై
యంతఁబట్టాభిషిక్తుఁడయ్యె॥సీ ॥ శృంగారమేపారసీతాంగనామణిమునునిజ
వామాంకమునవసింపఁ। దనపాదుకలుశిరంబునమోచిముందరహనుమంతుఁ
డతిభక్తినసుసరింపధవళాతపత్రమాతతధనుర్బాణముల్దాల్చిలక్ష్మణుఁడుదై
దండసేత। పరినిరుగడలవింజామరంబులుపూనిభరతశత్రుఘ్నులుపరిఢవిం
పనుపమోజ్జ్వలరత్నసింహాసనమున। సమరఁగూర్చుండికోటిసూర్యప్రకా
శుఁడై వసిష్ఠాదిమునిసమూహములచేతఁ। జెలగిరాముండుపట్టాభిషిక్తుఁడ

య్యె॥వ॥ఇట్లుపట్టాభిషిక్తుండైన శ్రీరామచంద్రుండు హితపురోహితామాత్యసుహృద్విద్వద్బ్రాహ్మణదాసదాసీజనంబులకును నానాదేశాధీశ్వరులకును విభీషణసుగ్రీవజాంబవత్సుషేణనల నీలగజగవయగవాక్ష గంధమాదనాదులకునువందిమాగధ పాఠకలోకంబునకునుదక్కినవారలకందరకు మనోరథంబులుదీరందగినరథతురగవారణ గోభూహిరణ్యాగ్రహారరత్నదివ్యవస్త్రాభరణగంధమాల్యాదులొసంగిసత్కరించియంతటఁదనపురోభాగవర్తియు బుణ్యకీర్తియునిటలతట ఘటితాంజలియునుగృతకార్యుండును నిరాకాంక్షుండునునిత్యానిత్యవస్తువివేకయుక్తుండును సకలవిషయైహికాముష్మిక భోగవిరక్తుండునుసమాదిషట్కసంపత్తియుతుండును ముముక్షుతాసమన్వితుండును మహాబుద్ధిమంతుండునునైనహనుమంతుంగనుంగొని కరుణారసంబుపొంగారజనకజాంగనామణినెమ్మొగంబుఁజూచిమనకు నిత్యభక్తుండునుబరమభాగవతశిఖామణియునైనయితనికి మద్దివ్యతత్త్వస్వరూపంబుపదేశింపుమనినబంగారంబునకుఁ బరిమళంబుగలిగిన తెఱంగుననుప్పొంగి మందస్మితముఖారవిందయై విశ్వమోహినియైన సీతామహాదేవి యాంజనేయుని కభిముఖయైయిట్లనియె॥

సీతాంజనేయసంవాదము.

మ॥ సుమతీరాముఁడునిర్వికారము సదాశుద్ధంబుబుద్ధంబచిం । త్యమవాచ్యంజతులంబతీంద్రియముసత్తామాత్రముక్ స్వప్రకా। శమునిర్ద్వంద్వ మునిర్వికల్పమజముక్ సత్సంవిదానందరూ । పమమూర్తంబజరంబు కేవలపరబ్రహ్మంబుచింతింపఁగక్॥క॥అవికారుఁడయ్యుఁగనకము। వివిధాభరణంబులైనవిధముననితడేఁదివినైభువినైరవినై । కవినైసర్వాత్ముఁడై ప్రకాశించుఁడగక్॥ క॥ త్రిగుణాత్మికయైయనిశము । జగములుపుట్టింపఁబెంపసమయింపంగాఁదగుమూలప్రకృతియనే। నగుదుఁజుమీసత్యముగమహాగుణశాలీ॥ క॥అమలుడగునితనిసాన్ని । ధ్యమువలనసృజింతుజగమంతత్రితనై యి। ట్లమరబుధులచేఁదత్సృష్టముగల్పింపఁబడునీయసంగునియందుక్॥ వ॥అదియెట్లనిననాకర్ణింపుమయోధ్యానగరంబున నతినిర్మలంబైన రఘువంశంబునందితనిజన్మంబునువిశ్వామిత్ర సహాయత్వంబునుదస్నుఖరక్షణంబునునహల్యాశాపశమనంబునుహరధనుర్భంగంబును మత్పాణిగ్రహణంబును బరశురామపరాక్రమభంజనంబునుబురప్రవేశంబును దండకారణ్యగమనంబునువిరాధవధనంబునుశూర్పనఖాకర్ణనాసికాచ్ఛేదనంబును ఖరదూషణత్రిశిరఃప్రముఖరాక్ష

సఖండనంబును మాయామారీచమరణంబును మాయాసీతాపహరణంబును జటాయుకబంధమోక్షలాభంబును శబరీపూజనంబును సుగ్రీవసమాగమంబును వాలివధంబును సీతాన్వేషణంబును సముద్రసేతుబంధనంబును లంకానిరోధంబును భీమసంగ్రామంబున భ్రాతృపుత్రపౌత్రబాంధవహితజనాదిసహితంబుగా రావణహరణంబును విభీషణరాజ్యప్రదానంబును బుష్పకారోహణంబును మత్సమేతంబుగా సాకేతపురగమనంబును రాజ్యాభిషేకంబు మొదలుగా గల కార్యంబులన్నియు నాచేత నాచరితంబులయ్యెనట్లగుచుండ నిర్వికారుం డఖిలాత్మకుండై నయీరామునియందజ్ఞానులచే నారోపింపంబడుగావున॥

ఉ॥ రాముఁడు నిర్వికారుఁడు నిరామయుఁడవ్యయుఁడక్షరుండు ని। ష్కాముఁడతీంద్రియుండజుఁడకర్తయభోక్తయసంగుఁడంతరా। రాముఁడు నిర్వికల్పుఁడు నిరంజనుఁడద్వయుఁడై నయాపరం। ధాముఁడుగాని చారుగుణధాముఁడుగా శిశుసమీరనందనా॥ క॥ మాయాగుణానుగతుఁడై। పాయక నానావిధప్రపంచం బితఁడే సేయునని తలఁచు నేమియుఁ జేయఁడసంగుండకర్తసిద్ధము వత్సా॥

వ॥ అని సవిని హనుమంతుండు సీతాదేవికిట్లనియె.

గీ॥ రామచంద్రుండు తారకబ్రహ్మమగుట। సత్యమగుఁగాని యిమ్మహోస్వప్నమయుని। సులభముగఁ గాంచు పరమసూత్రమెద్ది। నాకెఱింగింపవమ్మ లోకైకజనని॥

డింటనభ్యసించి-యంతటఁబ్రాణనిరోధంబుసేయందగు- నందుస్వభావని యత-రేచక-పూరక-కుంభక-క్రమంబులచేత-నేకవింశతిసహస్ర షట్ఛతాధిక సంఖ్యాజపమంత్రానుష్ఠానంబు మంత్రయోగంబు-ప్రతిదినసాభ్యస్తరేచకాదిత్రివిధానిలసంయమనఃపూర్వకంబుగాఁబ్రాణవృత్తియందపానంబును-నపానవృత్తియందుఁబ్రాణంబును - లయంబుగావించుటలయయోగంబు- మూలబంధోడ్యాణబంధ-జాలంధరబంధపూర్వకంబుగా-రేచకపూరకంబులనుడిగించిప్రాణాపానంబుల రెంటిని రేయింబగలొక్కచందంబునఁ గుంభించుటహఠయోగంబిది-త్రివిధప్రాణాయామంబువిషయంబులవలననింద్రియంబుల మరలించుట ప్రత్యాహారంబు సగుణనిర్గుణాత్మకవస్తుచింతనంబుధ్యానంబు- మూలాధారాదిదేశంబులఁజిత్తంబుసరికట్టుట ధారణాయోగంబు-నిర్మలనిశ్చలచిత్తవృత్తినిర్గుణబ్రహ్మత్వంబు సంపాదించుట సవికల్పనిర్వికల్పాత్మకసమాధియోగం-బిట్లష్టాంగయోగంబుప్రకాశించుచు నదియపరిపక్వచిత్తులకుయోగ్యంబిది-యణిమాద్యష్టైశ్వర్యముల నొసంగుచు- నాత్మజ్ఞానంబుప్రకటంబుగాఁజేయు-మఱియుఁబ్రవిమలచిత్తులకు- జీవబ్రహ్మైక్యజ్ఞానమాత్రంబునిచ్చు-నతిసులభంబయినవిజ్ఞానయోగంబు- రాజయోగంబనంబడు-నీరెంటికిశ్రీరామచరణకమలభక్తికారణంబు- దానికివైరాగ్యంబుమూలంబు-వినుము॥ శ్లో॥ ప్రత్యక్షావగమంబుఁబావనమునభ్యాసంబుగావింపఁగా। నత్యంతోరుసుఖంబుధర్మ్యమతిగుహ్యంబు తమం బాధ్యము। న్నత్యంబాగమసిద్ధమాదిమునిరాట్సంస్తుత్యముస్వేద్యము।నిత్యానందమురాజయోగమమహానిర్వాణమార్గంబగు॥ గీ॥ రాజగుహ్యమైన రాజయోగంబును। శ్రద్ధదానులగుచుజనములెల్ల। సంశ్రయింపలేకసంసారవనధిలో। మునుఁగుచుందురవిమూఢులగుచు॥ క॥ ఈరాజయోగమార్గం। బీరేడుజగంబులందునెవ్వారెఱుఁగరా। త్యాగాపులసనకాంగా। పారకృపాయుక్తులైన భక్తులుదక్క॥ గీ॥ రాజయోగంబును క్షితిరాజపథము। రాజగుహ్యంబుపరమంబురాజవిద్య। యదియుమూఁడువిధంబులలరుచుండు। సాంఖ్యతారకస్వదమనస్కములనంగ॥ గీ॥ తారకంబుమనశ్శుద్ధికారకంబు। సాంఖ్యమాత్మస్వరూపప్రకాశకంబు। ననుభవజ్ఞానమమనస్కమట్లుగాన। నావల[illegible]గెంత మొదలనీవవధరింపు॥ ఉ॥ తారకమున్నవాంబునిధితారకమంబుజ సంభవాదిబ్బాం। దారకసన్నుతరంబుభువిదారకమంచితరాగరోషసం। హారకమంబ్రభవాపరిహారకమాత్మ సుఖానుభూతివి। స్తారకమాగమాంతనుపచారకమైనస

రాత్మమారుతీ॥ క॥ తారకయోగముఁ దెలియఁగ । నేరక వేదాంతవాక్య నికురుంబము చే । నూరక వాదించుచుఁ జెడు । వారికి మోక్షంబుగలదె వాయుకుమారా॥ గీ॥ రాజయోగంబు పూనినిరంతరంబు। పట్టుగా నభ్యసింపఁగఁ బ్రాలుమాలి। కొన్ని వేదాంతయుక్తులుగూడఁ బెట్టి। పలుకనేర్చిన బ్రహ్మానుభవముగలదె॥ సీ॥ దారుణగాఢాంధకారంబడంగునే వసుధపైఁ గృతదీపవార్తవలన। నాకొన్న మనుజుని యాఁకలిదీఱునే ఘనసరసాన్నవర్ణనమువలన। నెట్టెఁ బేదవాని పేదఱికంబు వోవునే ద్రవ్యప్రభావకీర్తనమువలన। రోగపీడితుని బల్ రోగంబుదీరునే కలితౌషధప్రసంగంబువలన। జండిపడి బుద్ధిలో వెలినిండి మిగుల। దట్టమైనట్టి యజ్ఞానతమము దెగునె। తర్కితవిచిత్రశబ్దబోధంబువలన। ఫలితయోగానుభవదృష్టివలనఁ గాక॥ క॥ యోగాభ్యాసమువలనస। దాగతిచిత్తేంద్రియములదర్పములడగున్। రాగద్వేషాదులుచను। బాగుగ నాత్మకు సుఖానుభవముం గలుగున్॥

తారకభావము.

వ॥ అట్లుగావునఁ దారకయోగాభ్యాసంబు ముముక్షునకవశ్యకర్తవ్యంబట్లగుటఁ దత్ప్రకారం బెఱింగించెన సావధానచిత్తుండవై వినుము॥ చ॥ వనరుచునేమియుం దిననివానికి మిక్కిలి వెక్కసంబుగాఁ। దిని యెగఁబోయువానికి నిదీరనినిద్దురయొల్లప్రొద్దుఁ బై। కొనబడియుండువానికిని గొంకక రేవగలొక్కరీతి మేల్కొని వసియించువానికి నగోచరముల్వరయోగలక్ష్యముల్॥ క॥ యుక్తాహారవిహారుఁడు। యుక్తస్వప్నావబోధుఁడు రుకర్మములన్। యుక్తవిశేష్టుండగు ఘన। యుక్తునకగుఁ బరమరాజయోగము సుఖమై॥ సీ॥ వితతమై విజనమై విమలమై సుఖమై హాసంగు వివిక్తదేశమునందు। సమభూమియందు నిశ్చలముగా మిట్టపల్లములు గాకుండఁ బేలవముగాఁగ। వరుసఁగు శాజినవస్త్రంబులను పుగాఁ బఱచి యొప్పగవానిపైఁ దిరముగఁ। బూని పద్మాసనాసీనుఁడై యాఖ్యాఁదఁ గాయమధ్యమమును గళముశిరముఁ। జక్కఁగా నిక్కి త్రొక్కులు ముక్కుచక్కి। జిక్కఁ ద్రొక్కించి తక్కినదిక్కుఁగనక। మిక్కిలి దశేంద్రియంబుల ద్రుక్కఁజేసి। ఫలితముగ యోగమభ్యసింపంగవలయు॥ మ॥ యతధీచిత్తమరుద్ధశేంద్రియతనువ్యాపారుడై మానియై। హతకామాదివికారుడై గతభయుండై బ్రహ్మచారివ్రత। స్థితుఁడై శాంతమనస్కుడై స్వగురుమూర్తి ప్రోక్తలక్ష్యేక్షణస। ద్గతియామద్వయమభ్యసింతఁ దగు యోగం బంచితోద్యోగుఁడై॥ క॥ ఏకాకియును నిరాశియు। నేకాగ్రమనస్కుఁడును జితేంద్రియు

డత్యంత కాంతవాశినైగుణఁ జేకొనివరయోగమభ్యసింపఁగవలయున్॥
క॥ మారుతియీనియమంబులు। తారకసాంఖ్యామనస్కతత్పరులకుసాధా
రణములగుచువెలయుం। దారకయోగులకతిప్రధానములందున్ ॥ క ॥ వరు

పంచముద్రలు

సన్ ఖేచరియనభూ। చరియనమధ్యమయనంగషణ్ముఖియనఁగా। వరశాం
భవియనఁగలవీ। ధరలోపలముద్రలైదుతారకమునకున్॥ గీ ॥ సద్గురూపదేశ
సరణిచేనీయెదు। ముద్రలనువిశేషముగనెఱింగి । యభ్యసింపవలయు నట
మీఁదఁదారకం। బొందుబ్రణవనాదబిందుకళల॥వ॥అవియెట్లంటేని॥గీ॥కనులు
మూసియైనఁగడువిచ్చియైనభ్రూ। మధ్యమునఁజూపుమలచినిలిపి। యూ
ర్ధ్వముఖముగాఁగనొనరఁజూచిననది। ఖేచరియనుముద్రకీశ్వర్య॥ క॥ లో
చనములుగదలింపక। నాచాగ్రోక్తస్వనాసికాగ్రంబెప్పుడున్। గోచరముగ
జూచిననది। భూచరియనుముద్రయగునుజోధశరణ్యా॥ గీ ॥ కనులుసగము
మూసిఘననాసికామధ్య। సీమయందుఁజూపుచెదరనీక। నిలిపిమీఁదనున్నని
టలంబుగాంచిన। మధ్యలక్ష్యమగుఁగుమారతిలక॥ గీ ॥ కర్ణలోచననాసా
యుగంబుమూసి। మలఁచిభ్రూమధ్యమునఁజూపులునుమనము । నిలిపివర
నాదబిందుచిత్కళలఁగనుట। షణ్ముఖీముద్రయంద్రుసజ్జనులువత్స॥ క। అం
తర్లక్ష్యముబహిర। త్యంతవినిశ్చలసుదృష్టియపగతపవన । స్వాంతవికాశ
ముగలయది॥ వింతయగుచునొప్పుశాంభవీముద్రయనన్, మ॥అమరేంద్రా
ర్చితపూర్వవర్ణితనితాంతాంతర్బహిర్మధ్యల। క్ష్యములుద్యద్ద్వదమండ
లత్రయకళాసందర్శనాభ్యాసయో। గ్యములీరెండునునాదబిందురుచి సా
క్షాత్కారసద్ధేతుభూ । తములై యొప్పునిరంతరంబలఘుతన్ ధ్యానంబుగా
వించినన్॥ గీ॥ నాదబిందుకళలనయ మొప్పఁజూచుచు । నింద్రియములమన
మునివురుఁజేసి। సత్కవీశ్వరుండుస్వప్రకాశాత్మచి । త్సుఖముఁగాంచుఁబర
మసులభముగను ॥ చ ॥ లలితనినాదబిందుకళలన్గుఱిచేసినమానసేంద్రి
యం। బులువెలిలోపలందిరుగఁబోవకవానినచూచుచుండని। శ్చలమగుదే
హామయ్యేదవిచారముచేఁబరమాత్మ తత్త్వమున్। సులభముగానెఱుంగఁబడు
నమ్మిదిచక్కనిత్రోవయారయన్॥ గీ ॥ నాదబిందుకళలనాదరింపవి యోగి
యింద్రియములుమనమునిట్టునట్టు। పరువులిడఁగదానిఁబట్టఁజాలకకుందు। బ
ట్టివాఁడుపరమునెట్టుగాంచు॥ సీ॥ గాలంబులేనిచోజాలకాగ్రణి చేతఁబారిన
ఝాలముల్పట్టువడునె। సరియురిలేనిచోశకునాంతకుని చేతఁజొక్కంపుపక్షు

లుచిక్కువడునె। యోదంబులేనిచో నెగిమావటీనిచేఁగజరాజములు నరిక ట్టువడునె। తగువలలేనిచో మృగయాజనోదిచే ఘోరమృగంబులు కొట్టువ డునె। రాజితానందతారకరాజయోగ।పావనసమాధిలేనిచోఁబరమశుష్క తర్కవేదాంతవాదతత్పరులచేత । నింద్రియమనంబులు నిగ్రహింపఁబడు నె॥ క॥ జనమం జనంబుగైకొని । ఘనమగుధనమును నెఱుంగుకైవడినిరం జనతారకయోగముచే। కొనివరతత్త్వమును దెలియఁగుజీవుడనంతన్॥ గీ॥ ప లలముజూపిడేగనుబట్టురీతి। నమృతసమనాదబిందుకళానుభూతి । సుఖము నొందించిమఱిగించిచొక్కఁజేసి।యింద్రియమనంబులనునిగ్రహింపవచ్చు॥

నాదానుభవము.

గీ॥ వేదమిట్లుగాననాదబిందుకళాను। భవముఁదెలిపెమొదలబండితుల కుఁ దత్ప్రకారమెల్లఁదగనెఱుఁగించెద। విస్తరించితెలియవినుమువత్స॥ గీ॥ స ద్గురుప్రోక్తముద్రచే శ్రవణయుగము। మూసియాలింపఁబ్రణవంబు మ్రోయు మొదలఁ। జిణియనుచునంతటజిణిచిణియటంచు। మించి రెండవమాఱుఘో షించుననఘ॥ శా॥ కంటిన్నెమ్మదిఁగంటిసద్గురునినింకన్మేనిలోపువ్వులా। ఆం టంబూజలోనతుఁనంచుఁగరమర్ధిన్ దేహదామున్నగా । ఘంటానాదముఁ జేసెనోయనఁగనోంకారంబుహృద్వీథియ। న్మింటన్మ్రోయు । దదారవంబు గతిమీరఁదన్ విజృంభించుచున్॥ స్రగ్ధర ॥ కామక్రోధాద్యసముద్రాక్షసగ ణవిజయాకాంక్షినైప్రత్యగాత్మ। శ్రీమన్నారాయణుండఁచితవిమలమహాచి త్తశంఖంబునిండ। న్నేనుంబొరంగబూరించినగతి మొఱయుఁజిత్కళాదర్శకం బై । భూమానందప్రదంబై స్ఫుటనిగమశిరోభూషణోంకారమంతన్॥ మ॥ న లువొప్పందగుబ్రహ్మదండి నొకవీణాదండముం జేసిప । ట్జలజాతంబులమెట్లు గానిలిపి పంచప్రాణముల్ తంత్రులై । యలరంగాఁగొనిముక్తిశాలినిసహా స్రారంబునందుండిని। చ్చలువాయించెననంగ నొప్పఁబ్రణవస్వానంబు నా నంతటన్॥ తోటకవృత్తము॥ అమృతాంగనబోధమయాత్మునిశు । ద్ధమనకనవ నంబులుతాళముగా।నమరంగొనిపాడుచునాటియన। ట్లమలప్రణవారవము౦ తఁదగున్॥ సీ॥ సలలితేంద్రియగోపికలువరప్రీతిచేఁజను దెంచి తనుబొందిసరత సింప బ్రహ్మదండిలతావిభాస్వదాధారాదికపికావళిమహావికాసమొందఁ। బ్ర స్ఫుటిక్రొత్తపటుస్ఫుటఁగుండలీంద్రుం[illegible]త్యానందకమగునానాదు[illegible] బొం దుగాభూమధ్యబృందావనమ్మునఁబ్రత్యక్షబోధగోపాలుఁడాలీల । వి[illegible] మానసపవసహస్తముల చేతఁ। దనసుషుమ్నాముళలీలఁదాల్చిమధురగాన

మొనరించెననఁగనోంకారమలఘు । వేణునాదస్వరూపమై వెలయునంత॥
సుగంధివృత్తము॥ క్రూరరాగరోషవైరికోటినెల్లఁద్రుంపఁగాఁ। గోరియాత్మ
రాముఁడుండఘోరసంగరార్థమై । భూరిభేరికారవంబు భోరుకొల్పినట్టు
లోం। కారనాదమొప్పవింతగాఁగుమారుయంతటన్॥ మ॥ అమరేంద్రాదులఁ
గెల్చునొంపలరుమాయాకాంతనాడింపగా। నమలాత్ముండగునల్లమాప్రభు
వరుండాత్మీయవిద్యామృదం । గమువాయించెననంగనొప్పలలితోంకార
స్వనంబంతహృ ద్యమచింత్యంబతులంబవాచ్యమగునిత్యానందమైమారుతీ॥
సీ॥ నిఖిలేంద్రియములనునీలకంఠంబులత్యంతసంతోషనృత్యములుసలుప। ధ
మాఘామృతార్ద్రీకృతమనోవనీస్థలిశమముఖసుగుణసస్యములిగుర్ప। సమర
సానందనిర్ఝరముచేఁరాపదావానలం బెల్లఁజల్లార్పఁబడగ। భ్రూమధ్యదేశన
భోవీధిఁజిత్కళావిద్యులతాతుల్యవెలయుచుండఁదతచిదాకాశమధ్యసంగతస
మగ్ర। రాజయోగసమాధిధారాధరంబు। మోదవర్షంబుగురియుచుమ్రో
సెననఁగఁ। ప్రణవదశమనినాదమొప్పారునంత॥ వ॥ ఇట్లు-చిణీనాదంబునుజిణీ
చిణీనాదంబును-ఘంటానాదంబును-శంఖనాదంబును-వీణానాదంబును-దా
శనాదంబును- వేణునాదంబును- భేరీనాదంబును- మృదంగనాదంబును- మే
ఘనాదంబును-ననంబరగుదశవిధప్రణవనాదంబులను-శ్రీగురూపదేశపూర్వ
కంబుగా శ్రుతియుక్త్యనుభవంబులచేత- నెఱుంగవలయు మఱియును॥ గీ॥
భూరినాదంబకారంబుపుణ్యపురుష। విమలబిందువులసదుకారముగపీంద్ర। కళ
మకారము మూఁడునుగలియఁగూర్ప। ఘనతరోంకారమగు సదాగతికుమా
ర॥ వనమయూరవృత్తము॥ గౌరవయకారమునుకారముమకారం। బారయఁగ
గూడియొకయక్షరమనాద్యోం। కారమనఁగానిఖిలకారణమునై ఘంటారవ
మురీతిహృదయాబ్జమునమ్రోయున్॥ క॥ హృదయసదనమునఁబొదలెడి। సద
మలనాదామృతంబుచవిఁగొనకున్నన్ । మదిఁగదలుచుగుదురదుగలు। గయ
మొదలిటిపదముముదముగదురదుదయమె॥ క॥ నాదమునంచితపరమా। హ్లాద
ముచిత్తప్రసాదముపగతగురుసం। వాదముగతభేదంబని। వేదంబులుపలుకువే
దవేదాంతజ్ఞా॥ గీ॥ ప్రణవనాదరసామృతపానరతుని। విమలనయనములనిమీ
షత్వమువహింప। మనసుదేవాలయంబునమనికిమఱిఁగి। సలలితకళావిభూతి
చే వెలయుచుండు॥ సీ॥ అనిమిషుండజరుండునమృతుండుపటుశక్తిధరుఁడుసి
ద్ధుండువిద్యాధరుండు యోగీశ్వరుండుసాధ్యుండింద్రుఁడునుశుచిత్వమవలీ
యునుబుణ్యజనుఁడుభువన। వలియునువరసదాగతియును సుకృతార్థుండభ

వుఁడనఁ తుండనఖిలమిత్రుఁ। డతికళాశాలిమహాబుధుండుకవీశ్వరుండును సు
మనోగురుండుఘనుఁడు। హంసవాహనుండునచ్యుతుండుశివుండు। పరమపు
రుషుఁడగుచుఁబరగుచుండు। బవనతనయవినుముప్రణవనాదామృత। పాన
తృప్తుఁడైనమానవుండు॥ గీ॥ఆంజనేయయింకనంతర్బహిర్మధ్య। దృగ్వి
లోకితప్రదీప్తచిత్క। ళావిభూతియెల్ల భావించిచెప్పెద। నాదరించిచూడు
మాత్మయందు॥గీ॥కనులురెండుగురునియనుమతిఁగొనిమూసి। బొమలనడు
మద్విదళకమలమునను। విమలదృష్టినిల్పి శమలలితాత్ముఁడై। చూడవలయు
లక్ష్యశోధనలును॥

చిత్కళాసాక్షాత్కారము.

క॥ మునుపుగహృదయాకాశము। గనుపట్టుంజూపులకునుగన్నులవెంట
న్గనునదిమనమదిగావుఁన। గనఁదగునాకాశపంచకంబందుఁదగ॥ వ॥ఇట్లుతన
లోచనంబులకుఁగనుచూపుమేరగోచరంబైనహృదయాకాశంబునందుఁగే
వలనిరాకారంబైనగుణరహితాకాశంబునునిబిడనిష్ఠురనీరంధ్రగాఢాంధకా
రాకారంబైనపరాకాశంబును ప్రళయకాలప్రజ్వలజ్వాలా ఖీలద్దావానలా
కారంబైనమహాకాశంబును వివిధవిచిత్రవితతాపరిమితద్యుతిభరితంబైనత
త్వాకాశంబునుబ్రచండ మార్తాండమండల శతకోటిప్రభాభాసురంబైన
సూర్యాకాశంబునుననుపంచాకాశంబులనవలోకింపవలయుమఱియును॥గీ॥
ఆంజనేయవినుతదాకాశపంచక। మధ్యమమునవెలుఁగుమహితకళల। చంద
మెల్లనీకుముందుగావినుపింతు। సందియములుమానిపొందువాని॥ సీ॥ మందా
కినీసుధాసందోహదుగ్ధాబ్ధిసౌందర్యలహరులచందమునను। మందారమల్లికా
కుందారవిందోరుచందనపుష్పర్క్షచయముపగిది। నిందిరాసుందరీమందిరాం
తమణికరందనిర్ఝరరుచిప్రతతిరీతి। నిందుభృన్నందిఫణీంద్రసంక్రందవకరి
సింహాదిసృష్టిబృందములభాతి। హారనీహారడిండీరశారదాభ్ర। హీరకర్పూర
తారకాకారకాంతి। కరణినాకాశపంచకాంతరమునందు। మండితములగుఁజి
త్కళామండలములు॥మరియును॥సీ॥సద్యస్తమోనాశఖద్యోతమానసద్విద్యు
ల్లతాప్రభావిధపగిది। హృద్యత్రపావేద్యఖద్యోత సందోహవిద్యమానద్యు
తివితతికరణి। ఘోరాంధకారవృద్ధ్యారినీలసవారివారివాహచక్రవజమురీ
తి। నీలవైడూర్యప్రవాళాబ్జరాగముక్తాఫలగోమేధికములభాతి। శుద్ధమాణి
క్యమరకతశోణరత్న। తప్తతపనీయరుచులచందమునహృదయ। మండితాకా
శసంఘ మధ్యమమునఁ। గానఁబడుచుండుఁజిన్మయకళలువత్స॥ శా॥ చండాం

శుప్రభలుట్టిపడగతిభాస్వచ్చిత్కళాకోటులు । ద్దండస్ఫూర్తులఖండఖండ
ములునై తండోపతంబులై । నిండారంగనుపట్టి వెండియునుహృన్నీరేజమ
ధ్యాంచితాఖండాకాశపరంపరాంతరమునగమ్యంబులై యంతటన్॥సీ॥ తరు
ణబోధారుణోదయదీప్తినజ్ఞానగురుతమమజ్జహృద్గుహాలనడఁగ । ఫుల్లషడ్జల
జాతములమీఁద నిక్కి హంసముద్రివేణీ సంగమమున మెలఁగు । విమలేంద్రి
యేందీవరములెల్లముకుళింపమనమనుశశిసుఖవనధిజాలు । సలలితజ్ఞానవిజ్ఞా
నకోకంబులన్యోన్యసంగతములై యనఁగిఁపెనఁగఁ । నాతతాజాండపిండాండ
జాతములను । బూని వెలగించుపట్టుతరస్ఫూర్తితోడ । ఘనతరాంతర్హృ
దాకాశమున నెలుంగు । మండితాఖండచిద్భానుమండలంబు॥గీ॥ సకలకమల
ములకుసాక్షియై స్వప్రకాశితఁదమోఘ్నుఁడగుచుఁజక్షురాది । కప్రవర్తక
త్వగరిమభాసిలుసత్స్వ॥భావుడగుచుఁజిద్విభావసుండు ॥ క॥ భూభ్రమధ్యోద
య్యశైలము । పై మొదలందోఁచియంతబ్రవిమలహృదయ । వ్యోమారూ
ఢుండింద్రియ । తామరసానందకరుఁడు దా పై వెలుగున్॥సీ॥అంతకుమున్నె నీ
వపరోక్షవిజ్ఞానచక్షువుల్ । దెఱచియజ్ఞానమోహా । నాంగితాదాత్మ్యరూ
పాలింగనముమానిచయ్యనఁతనువనుశయ్యడిగ్గి । చారువైరాగ్యవిజ్ఞానోప
రతులచేమాన సస్నానకర్మములుదీర్చి । యనిశంబుశుద్ధీంద్రియ ప్రేరకుం
డెవ్వఁడా దేవసవితృమహాప్రకాశ । మెలమి సేనంచులోచనాంజలులచేత
ఘనతరానందబాష్పకార్ఘ్యంబులిచ్చి । మొదలసందేహ మందేహముఖప
రప్రణాశమొనరించియంతనానందమలర॥క॥మానసజపమునిర్వృత్తి । ధ్యాన
ముఁగావించియక్రియాత్మార్చనముం । బూని యొనరించిచిదఖం । డానం
దంబనుభవింపుమయ్యమహాత్మా ॥గీ॥అట్లఖండసుఖామృతావాప్తిఁజెంది । చి
త్తవిశ్రాంతితాంబూలసిద్ధిఁగాంచి । మురిసియసమానమూర్తివై ముక్తికాం
తతోవినోదింపవయ్యవాతూలతనయ॥ సీ॥ కామాదిఖగములగజిబిజులడఁగ
దేహాత్మాభిమానార్కుఁడస్తమింపఁ । సలయవిక్షేపకహ యరసాస్వాదధీం
ద్రియాబ్జములునిద్రించుచుండ । విలసదాత్మాకారవృత్తికైరవజాతమింపొం
దివికసింపనెఱుకమలుపులనుచక్రయుగమునకతి వియోగముల్గఖండవిజ్ఞానన
క్షత్రతతులుతెలివి వెల్వెలఁబోవ నిర్మలఘనశ్చకోరతృష్ణాపహంబుచల్లా
రనంత । ననితరగహనగహ్వరాకాశమున వెలుంగు । పరిడితాఖండచి
చ్చంద్రమండలంబు॥
వ॥ అయ్యవసరంబున సుషుమ్నాంతఃపురంబున నప్రమేయతురీయశయ్యా

తలంబున హంసయానయు నిర్నిరీక్ష్యకళాభాసమానయు- మూలాధార మణిపూరకకింకిణీసమన్వితయు స్వాధిష్ఠానకాంచీకలాపయు- హృదయకీలితానాహతరత్నభూషితయు- గంఠవిభ్రాజితవిశుద్ధమంగళసూత్రాలంకృతయు- భ్రూమధ్యప్రకాశమానసదమలద్విదళలాలాటికాశోభితయు- సూర్యచంద్రమండలతాటంకయుగళవిరాజితయు - ధగద్ధగాయమానసౌదామనీలతాశరీరిణియు - శుద్ధసత్వదుకూలావృతయు- సచ్చిదానందస్వరూపిణియు నైనముక్తికాంతను - యోగజ్ఞానకరంబుల గాఢాలింగనంబుజేసి- నానావిధప్రణవనాదంబులను- కంకణమేఖలామంజీరశింజితగళరవమణితాద్యారవంబులు చెలంగవిచారజనితజ్ఞానానందరసమధురాధరామృతంబును భవించుచుఁ- బరమశమంబనునిఱుచెమటవొడమ- నిర్నిద్రాక్షుద్రముద్రాలక్ష్యదృగ్వచనమనోభావజ్ఞానంబులనేకరూపంబులుగావించి - వితతాపరిమితామపమితపరమోపరతిసుఖరసికుండవును- సమాత్మరతుండవును-సంప్రాప్తాత్యంతమర్మస్థానుండవును- సందర్శితానంతకలామండలుండవును-బ్రకళితబిందుండవున్నై -యానందిపుము॥గీ॥ఆత్మ రతిమర్మగియంతంతకు పరతి। సుఖములనుజెలంగినురుచిరాత్మ। సమరతులనుబొంగి సంపూర్ణకామతి। రాజభోగివగుమురాజయోగి॥ గీ॥ ఫాలముననుదృష్టిపైగుండలీంద్రుండు। మస్తకమునఁజంద్రమండలంబు। నమరనమృతమయతహతధర్మకామార్థ। ఫరుఁడవగుము త్రిపురహరుఁడవగుచు॥చ॥ తొలుతననాదికాలకృతదుష్కృతపుణ్యవిమిశ్రకర్మకో। టులనుసమిచ్ఛయంబులఁగడున్భసితంబుగజేయుచున్నము। జ్వలసదఖండచిద్వరసువర్ణమయామలదివ్యవహ్నిమం। డలము వెలుంగునంతటవిడంబితహృద్గగనాంతరంబునన్॥మ॥ ఉరు రాగాదిగుణాజసంఘమునునాదోంకారమంత్రంబుచే। తరయంబార వధించియాత్మవిషయేధర్మశ్రేణితోఁగూడజే। చ్చెరనానావిధవాసనాజ్య ములతోఁ జిద్వహ్నిమధ్యంబునన్। వరుసన్వేలిచిసౌఖ్యసోమరసపానంబంతఁగావింపవే॥ గీ॥అమ్మహోజ్జ్వలసూర్యసోమాగ్నిమధ్య। సీమయందంతఁ గనుపట్టుశీతధామ। చందధామానలాత్మకాఖండధామ। మండితాదిహిరణ్మయమండలంబు॥వ॥అనిమఱియును॥ సీ॥ మహనీయవైశాఖమధ్యాహ్నకాండ।సంకలితమార్తాండమండలముపగిది ॥ జారునిర్మలశరత్సమయరాకాసముజ్జ్వలపూర్ణచంద్రమండలముభంగిఁ। దప్తహేమాభిదీప్తజ్వాలికాజాల విలయకాలాగ్నిమండలమురీతి। నీలతోయదమధ్యనిగతకమనీయ విలసౌదా

మనీలతికభాతిఁ। బరగినీవారశూకంబుకరణిసూక్ష్మ । మైవిమలమైయువర్ణమై
యప్రమేయ। మైయచింత్యప్రకాశమైయలరుచుండుఁ । జండరుచులహిర
ణ్మయమండలంబు॥ క॥ అదియాపోజ్యోతియనం। గదలకద్వీదళమునఁదనరు
కళయామీఁదన్। మొదలిటివెలుఁగువెలుఁగున। ల్లదెయాత్మారామతత్త్వమ
గుననిలసుతా॥ మత్తకోకిల॥ కోటిసూర్యులుఁగోటిచంద్రులుఁ గోటికోటిత
టిల్లత। ల్సాటిగాఁబరిపాటిగానొకచోటనిల్చినరీతిన। మ్మేటివెల్గుదగంద్రి
కూటముమీఁదఁజూడనొముదృశ్యముగ్। దాఁటిమాయనుమాటిమాటికిఁదాల్మి
చేనటుమీఁటుచున్॥వ॥ఇట్లుభ్రూమధ్యవీధియందు-హృదయాకాశంబునంగ
పించుమవియన్మండలతమోమణ్డలమేఘమణ్డలవిద్యున్మండలతారామండలజ్యో
తిమండల- సూర్యమండల-చంద్రమండల-వహ్నిమండల.హిరణ్మయమం
డలంబులను- దశవిధమండలంబులఁ బూర్వోక్తదశవిధనాదంబులను-వక్ష్య
మాణబిందుకోశాత్మకహంసతత్త్వంబును మహాకాశమధ్యంబునఁగనుపించుజీ
మూతంబులచందంబున- నెవ్వనియందుఁదోఁచు - ననిలాదిభూతచతుష్ట
యంబును-దత్కార్యంబులను -నంటనిమింటిపగిదినిన్నింటినెవ్వండంటకుం
డు-నాదిత్యుండఖిలరూపంబులఁ బ్రకాశింపఁజేయునై వడినెవ్వండు చిన్మా
త్రుండై యిన్నింటిని వేర్వేరవిభజించియెఱుంగు-నతండీబిందునాశకళాతీ
తస్వప్రకాశనిత్యశుద్ధబుద్ధముక్తపరిపూర్ణసచ్చిదానందస్వరూపప్రత్యగభిన్నప
రమాత్మారాముండగు-విశుద్ధసత్త్వప్రధానయుఁ- బరమవైరాగ్యబోధోపర
తిస్వరూపిణియు-బిందునాదకళాత్మికయుఁ-గేవలబ్రహ్మైక్యవిద్యామయ
యునైన-నన్నాశ్రయించి-యద్వితీయాపరోక్షబ్రహ్మచైతన్య స్వరూపకుం
డైన-యీయాత్మరామునియందాత్మాకారాకారితవృత్తిగతచిదాభాసకుం
డవై నసీవు- ప్రచండాతపమధ్యనిక్షిప్తదీపకళికవిధంబునజ్ఞానకర్మేంద్రియప
వనమనోవృత్తివిలయపూర్వకంబుగా-నేకీభూతుండవై -నివాతదీపంబుభం
గి-నిస్తరంగసముద్రంబుపోలిక-విగతాశేషవర్ణపాదపంబుచాఢ్వనసీలపీతాది
వర్ణశూన్యగగనంబుకరణిస్వప్నజ్ఞానవునరుత్థానవిరహితసుషుప్తిలీనిశ్చ
లుండవునునిశ్శేషుండవునునిశ్శంబుండవునునిశ్శబ్దుంవునునిర్వికల్పనిరాకార
సుఖస్వరూపకుండవునునైబాహ్యాభ్యంతరంబులుమరచి-నిరుపమరాజయోగ
తురీయసమాధింబొందుమనియుపదేశించివెండియునిట్లనియె॥గీ॥ అట్టిపూ
ర్ణసమాధమనోనిలీనుస। చలనముడుగక కానిగోచరముగాదు ।యవియు

బిందువుచాంచల్యమడఁగకున్న। నిశ్చలంబులుగావువినిశ్చితాత్మ॥తే-గీ॥అట్టి బిందువుచాంచల్యమడఁగ డెందు । హంసతత్త్వంబు నెఱుఁగక యట్లుగాన దానివివరింతువినుమదిగానఁబడిన। గాలిబిందువుమనమునుగదలకుండు॥తే గీ॥ కంజపుంజానుగతిసౌఖ్యగతులమెఱసి। యాతతబ్రహ్మసంస్థానమగుచు లలిత। మానసానంతకరమైనసత్వమమర। సత్యగతి నొప్పునీహంస చక్రమ నఘ॥ఆ-గీ॥ వినుముపాలునీళ్లువిభజింప నేర్చిన। పరమహంసపగిదిఁబ్రబదితాత్మ। పరమహంసుడైనపరమహంసుఁడసార । సారములనుబంపఁజాలునన ఘ॥తే-గీ॥ చటులసంసారదుఃఖనాశనకరంబు। హంసతత్వార్థవిజ్ఞానమతిరహస్య। మట్లుగావునజెప్పెదనవధరింపు। పరమభాగవతోత్తమభక్తవరద॥వ

హంసతత్వోపదేశము.

మాతృపితృ భుక్తాన్న సంభూతరక్తశుక్లబిందుజనితంబై త్వఙ్మాంసరుధిరమజ్జాస్థిస్నాయువులనుషట్కోశికంబులుగలిగి యొప్పు-నీస్థూలశరీరంబునందు డెబ్బదిరెండువేలనాడులు గలవందు-గుదంబునకంటె రెండంగుళంబుల మీఁదట- లింగంబునకంటె రెండంగుళంబులక్రిందటఁ-గన్యకాయోనిసన్నిభంబై యధోముఖాగ్రంబై- మూఁడుకోణంబులుదనర- దేహమధ్యస్థానంబునమూలాధారచక్రంబలరు-నది మొదలుకొనిసహస్రారంబుతుదగాఁ-బ్రుష్ఠభాగంబున వీణాదండంబుభంగి-సమస్తనాడికామూలకందంబై -మూర్ధ్వచ్ఛిన్నవంశాభంబై-షడాధారసమన్వితంబై యుండు-దీర్ఘాస్థిబ్రహ్మదండియనంబరఁగు. నాబ్రహ్మదండిమూలాధారాగ్రకోణస్థయై-కుండలీనామపరాశక్తియుక్తయై-ప్రాణాగ్నిబిందునాదనిలయయై-సావిత్రీసరస్వతీనామికయై-బ్రహ్మరంధ్రగతయై-సుషుమ్నానాడిప్రవర్తిల్లుఁ-దద్వామదక్షిణపార్శ్వమ్ములయందాధారంబు మొదలుకొని-నాసికాగ్రపర్యంతంబువ్యాపించి-నాడీచక్రసంస్యూతలై. పితృయాన-దేవయాన-సంజ్ఞికలై-చంద్రసూర్యమండలంబులంబొంది-యిడాపింగళలనునాడులొప్పుచుండు-నాభీమండలంబు నాశ్రయించి- కుక్కుటాండసంబువిధంబున నాడీచక్రంబమరు-నానాడికలన్నాడీచక్రసముదితలట్లుగావున: గాంధారియు-హస్తజిహ్వ యనునునాడులు నేత్రాంతవ్యాపినులు- పూషా-లంపూషానాడులు-కర్ణద్వయానుగతలు - శుఖాఖ్యనాడి-భ్రూమధ్యంబు నొంది-ఘ్రాణరంధ్రయుగ్మంబులు -శ్రోత్రరంధ్రయుగ్మంబును-భ్రూమధ్యమండలంబుదిగువంగఁ ఁసియుండు-నచ్చోటుశృంగాటకంబన-దట్టిస్థానంబునన-విలసిల్లు - గంగాయమునాసరస్వతులను పిల్లు

గలయిడాపింగళాసుషుమ్నలుగూడిన - భ్రూమధ్యస్థానంబు త్రికూటంబనఁ - త్రివేణీసంగమంబనందగు - వాక్ప్రసారిణియైనసరస్వతీనాడి - జిహ్వాంతగామి వియగు - విశ్వోదరీనాడి - చతుర్విధాన్నంబులభక్షించుఁ - గంఠస్థయైన పయస్వినీనాడి క్షుత్తృష్ణల నుదయించుచు - జలపానంబాచరించుచు - మరియునా డీచక్రసముద్భూతలయిన - మూడునాడులధోముఖలై యుండు - నందరక్తాహ్వయనాడి శుక్లంబును - సినీవాలీనాడిమూత్రంబును గుహూనాడి మలంబును - బహిర్గతంబుగఁజేయు. శంఖినీ - దామనీ - నాడులు - భక్షితాన్నరసంబులుగ్రహించి కపాలకుహరంబునుబొంది - శిరంబుననమృతంబుగావించు. నదియునుంగాక - హృదయంబున నేకోత్తరశతనాడులుదనర్చు - నందొక్క - నాడియూర్ధ్వగామినియగు - నన్నాడీమార్గంబు మోక్షమార్గంబని - వేదాంతంబులు పలుకు - నిట్లు వివరించి చెప్పిన వెల ముఖ్యనాడులు - వీనిలోనిడాపింగళా సుషుమ్నలు శ్రేష్ఠనాడులగు - నందు బ్రహ్మనాడిసకల నాడికాశిరోమణియగు - నిత్తెఱంగునం - దిర్యగూర్ధ్వాధః ప్రసృతలై పరఘుసుషిరప్రధానలయిన - ద్విసప్తతిసహస్రనాడులయందుఁ - జలన - ధావన - కంపనా - కుంచన - శోషణ - ధర్మకంబులయిన - దశవిధప్రాణంబులు మెలంగు - నందుహృదయస్థానంబునవసియించి - ప్రాణుండిడాపింగళాఖ్యనాడికారంధ్రద్వయంబువలన - నుచ్ఛ్వాసరూపంబుచేతబాహ్యంబున కునిర్గమించిద్వాదశాంగుళపర్యంతంబరుగుదెంచి యచ్చటనడంగు - గుదస్థానంబునందుండియపానుండు - నిశ్వాసరూపంబుచేతఁ బ్రాణునకునధోముఖంబున నెదురుగానడుచుచునధోముఖనాడీత్రితయంబువలననమలమూత్రశుక్లంబుల వెడలించుచుండుఁ - గంఠదేశంబునవసియించి - యుదానుండు - మనంబునందలి సంకల్పవికల్పంబులజిహ్వాద్యష్టస్థానంబులవలన - శబ్దరూపంబుగాఁబలికించుచుసుషుప్త్యవసరంబున - సకలేంద్రియంబులసంగ్రహించి - యుపశమింపంజేయుచుఁ - బ్రబోధసమయంబున వాని నెల్ల నెప్పటిచోట్లనుంచుచు - మఱియునులోకాంతరగమనాగమనంబులసమర్థుండై యొప్పుచు - నగ్నిష్టోమమయుండై - సుషుమ్నారంధ్రంబునాశ్రయించి బ్రహ్మరంధ్రంబునకుద్గమించుచుండు - సర్వశరీరంబునవ్యాపించి - వ్యానుండు - బాహ్యశీతోష్ణంబులనభ్యంతరంబునకు [illegible] బాహ్యంబునకిచ్చుచు - భక్షితాన్నరసంబు - నంతటం [illegible] యుండు - నాభిస్థానగుండైనసమానుండు - జఠరాగ్నిమండలంబున [illegible]

పభుక్తచతుర్విధాన్నంబులం బచనంబుచేసి - యెల్లనాడులకుం బంచిపెట్టు-
నాగుండుద్గారంబును - గూర్మండున్మీలనంబును - గృకరుండుక్షుతంబును.
దేవదత్తుండువిజృంభణంబునుసర్వవ్యాపియైనధనంజయుండు -మృతంబై
ననువిడువక దేహస్థూల్యంబుఁ బుట్టించుచుండు - నిటులదశవాయువులతోఁ
గూడి - దశేంద్రియాన్వితంబై - కామరాగద్వేషాది వికార సహితంబై విష
యసుఖగ్రహణంబుకొఱకు - నధోముఖంబై శ్రవణేంద్రియంబువలనద్వివి
ధశబ్దంబులను - త్వగింద్రియంబువలనఁ-బంచవిధస్పర్శంబును - నేత్రేంద్రి
యంబువలన.షడ్వర్ణంబులను- జిహ్వేంద్రియంబువలన-షడ్విధరసంబులను
ఘ్రాణేంద్రియంబువలనఁ-ద్రివిధగంధంబులననుభవించుచు. వెండియు వా
క్పాణిపాదపాయూపస్థలతోడంగూడి వచనాదానగమనవిసర్గానందకర్మంబు
లనొనర్చుచు-మనంబుప్రవర్తించుచుండు-నమ్మనంబును గరణంబుగాఁగై
కొని-తత్పవనమనోగ్రంబునఁ-గర్తృత్వభోక్తృత్వాదిధర్మసమేతయైన బు
ద్ధివిలసిల్లు-నిదియైబిందువనంబరగు- నదిసర్వకార్యకారణాశ్రయయును- ని
ఖిలవాసనావాసితయు నగుంగావుని-నమ్మానసమారుతేంద్రియశరీరంబుల
తోఁగూడి-విషయాభిముఖయై-తచ్చాంచల్యంబువలనఁ - దానునుం జెలిం
చుచు-బహిరంతర్విషయానుభవంబుచేయుచు-సుషుప్తియందజ్ఞానాకార
బగుచు- జాగ్రత్స్వప్నంబులయందుబుధ్యాద్ధ్యాకారంబై తోఁచుచు- ననాది
కాలంబుననుండి- ముక్తిపర్యంతంబనంతకర్మంబువాచరించుచు- తత్ఫలం
బులగుసుఖదుఃఖంబులుభుజించుచు'నవిచారరూపిణియై-నిరంతరపర్యటన
శీలయైయుండుమఱియును॥ క॥ ప్రతనుప్రాణమనోగ్ర। స్థితబుద్ధియెబిందువం
దుఁజెలగెడియాత్మ। ప్రతిబింబమెకళపవనో। న్నతఘోషమె సుమ్ముప్రణవ
నాదమువత్సా॥ క॥ ఆనాదబిందుకళలం। గానంబడుచుండువానిఁ గనుపురుష
డెప్ర। జ్ఞానఘనుడైనరాముఁడు। నానావిధతత్వములకునాథుఁడుపుత్రా॥ సీ॥
అట్టిశ్రీరామతత్త్వాభాసకళతోడ నెనసినయాబిందు వెల్లప్రొద్దు। మార్తాండ
చంద్రాగ్ని మండలాన్వితసూత్మ చతురగ్రములకుసరినధోము। ఖంబుగాను
న్నహృత్కమలంబులో బహిర్ముఖమైస్వవిషయానుభూతిగలిగి। మానకపవ
మానసేంద్రియ దేహసంగతినూరకసంచరించు। నట్టిగావునదశనాడికాం
తరస। దశవిధేంద్రియపవనచిత్తముల నెల్ల హంసతత్వానుభవమునసడచిని
లిపి। యచలముగ జేయుమంతటనాంజనేయ॥ గీ॥ ఇంద్రియములనిగ్రహిం
చిప్రాణములతో। మానసమునఁగూర్చివానితోడ। హంసయనఁగనొప్పు


నక్షరద్వయముయో। జించిసంతతముభజింపవలయు॥ వ॥ అదియెట్లంటేని॥ సీ॥ అనిశంబుపద్మాసనాసీనుఁడై చూపులమరంగనాసికాగ్రమునవిలిపి। యింద్రియములనెల్లనిట్టట్టుపోనీక మదిచేతఁదిరముగాఁగుదియఁబట్టి। ప్రాణాదిదశవిధపవనంబులనువికారములంటకుండఁజొక్కముగనునిచి। కామరాగాదిసంకల్పవర్జనముగాస్వాంతంబునరనిసిశ్చలము చేసి। యనిలమానసములతోడ హంసమంత్ర। మమరఁగూర్చి జపించుచునంతమీఁద। హృదయనభమునబిందువుగనలకుండఁబెంపుగానాదకళలవీక్షింపవలయు॥ గీ॥ నాదబిందుకళలకాదిరైద్రష్టలై। సర్వదృశ్యమునకుసాక్షియగుచుఁ। జిత్స్వరూపమై నశ్రీరామతత్త్వమా। నమలమగుహకారమాంజనేయ॥ గీ॥ మహితదేహేంద్రియప్రాణమానసాది। దృశ్యరూపిణిరై జడాత్మికయుద్రిగుణ। కలితయుననాదియుమహావికారిరైన। ప్రకృతియగునుసకారంబుపరమపురుష॥ క॥ వినుమాపురుషప్రకృతుల। ఘనతాదాత్మ్యంబుమధ్యగతబిందువుగా। వునహంసయనఁగజీవుం। డనిలమనోయుక్తుఁడగుచునతఁడువెలుంగున్॥ వ॥ ఇట్లునిర్వికారుండయినపురుషునకును-గేవలజడాత్మికరైనప్రకృతిని-బ్రత్యేకంబుగాఁ-గర్తృత్వభోక్తృత్వాదిరూప సర్వసంసారంబు ఘటింపదట్లుగావున హకారస్వరూపకుండయిన యాత్మండాత్మశక్తియైనసకారంబులో - నన్యోన్యతాదాత్మ్యధ్యానరూపంబునంగూడి-హంసస్వరూపకుండై నజీవుఁడు- నవద్వారపురంబునంబ్రవేశించి-వివిధేంద్రియప్రాణమనోయుక్తుండై- పంజరాంతరంబున-మెలంగుపులుంగు-తెఱంగునఁజిక్కి- వెడలనుపాయంబుగానకుండియు-నానావిధభోగంబులనుభవించుచుం-గ్రీడించునట్టిహంసకునగ్నిసోమలుపక్షంబు- లోంకారంబుశిరంబు- దినేత్రంబుముఖంబు- రుద్రరుద్రాణులుచరణంబులై యొప్పార-భానుకోటిప్రతీకాశంబై - కాష్ఠంబులయందువహ్నియును- దిలలయందుదైలంబును- క్షీరంబునయందాజ్యంబును - వ్యాపించియున్నచందంబున - బ్రహ్మాదిస్తంబపర్యంత సర్వభూతంబులయందు- హృదయకమలంబధిష్ఠించియుండు - నందుఁబూర్వదళంబున బుణ్యామతియు నాగ్నేయదళంబుననిద్రాలస్యాదులును- యామ్యదళంబునఁగ్రౌర్యశేముషియు- నైరృతిదళంబునఁబాపబుద్ధియుఁ-బశ్చిమదళంబునఁగ్రీడయు- వాయువ్యదళంబున గమనాదిమనీషయు - సౌమ్యదళంబునరతి ప్రీతియునీశాన్యదళంబునద్రవ్యాదానంబును - మధ్యంబునవైరాగ్యంబును గేసరంబునజాగ్రదవస్థయుఁగణికయందు స్వప్నంబును-లింగంబునసుషుప్తియుఁ-బొందుచుం

డు-శమటియునై ప్పుడుపద్మత్యాగియగు- నప్పుడునాదంబునవిలీనంబగు-నవి
తురీయం- బన్నాదంబాధారాది(బ్రహ్మరంధ్రపర్యంతంబు- శుద్ధస్ఫటికసంకా
శంబై నిండియుండునదియె- పరమార్థతత్త్వరహస్యంబని- యోగీశ్వరులచే
తఁజెప్పంబడు-నట్లగుటం జేసి॥ క॥ దేశికనాథునిమహాదుప। దేశమువలనన్వి వే
కదృష్టివలనద । న్నాశస్థలముసుషుమ్నా । దేశంబనిదానికీలుఁ దెలియఁగవల
యుఁ॥ గీ॥ సర్వభూతహృదయజలజాతములయందు । సమతఁబవనమానస
ములతోడ । హంసయనుచుఁబలుకునతఁడె నేననుకీలుఁ । దెలిసితలఁపనదియు
బాలియనంత॥ గీ॥ ఈరహస్యమెఱిఁగియేకాగ్రచిత్తుఁడై । సంతతముభజిం
పఁజాలునేని । యనిలమానసములుహంసంబుతోఁగూడ। నిలయమొందు
మొదలివెలుఁగునందు॥ సీ॥ హృదయగత(ప్రాణుఁడే తెంచునాసికావివరంబు
వలనవెలికిద్వాద। శాంగుళపర్యంతమది రేచకంబగునరు దెంచునంతలోన
ర్థసమయ । మచ్చోటలయమగునదిబహిః కుంభకంబారీతిలోపలికరుగునది
యె। పూరకంబన నొప్పుఁబూరించునంతలోనర్థకాలంబుదానడఁగునచట। న
దియునాంతరకుంభకంబనఁగఁదనరుఁ। బొసఁగనిబ్భంగి రేచకపూరకాది। గ
తుల చేవిహరించునీగాలినానిఁ । గలసిమదితోడహంసయుమెలఁగునపుడు॥
గీ॥ పూరకమునహకారమ్ము పొందుపఱచి।కుంభకంబునబెంచువుఁగూర్చియం
త। రేచకమునసకారంబుఁజూచివానిఁ। దెలియుతెలివిదియె నేనని తెలియవల
యు॥ గీ॥ ఇట్లనిలమానసములలోనెనసిహంస । యాఱుకమలంబులందునహ
ర్నిశంబు । లీల చేనిరువదియొక్క వేలయాఱు। నూఱుమాఱులువిహరించు
మేరతోడ॥ వ॥ అట్లుగావున-గుదస్థానంబున-వశషసవర్ణగంబై చతురశ్రయు
క్తంబై -తప్తకాంచనపుష్పసన్నిభంబై- మహీనిలయంబై ఘ్రాణాకారణం
బై మూలాధారచక్రంబువిలసిల్లు- నందువినాయకునికాఱునూఱులును-లిం
గస్థానంబున-బభమయరలవర్ణగంబై - షడ్దళసమన్వితంబై రక్తవర్ణంబై - జ
లాలయంబై -రసకారణంబై స్వాధిష్ఠానచక్రంబురంజిల్లు- నందుఁజతుర్ముఖు
నకాఱువేలును-నాభిస్థానంబున- డఢణతథదధనపఫసవర్ణగంబై - దశదళో
పేతంబై -తేజోనివాసంబై పీతవర్ణంబై నేత్రకారణంబై మణిపూరకచక్రంబు
ప్రకాశించునందు(శ్రీమహావిష్ణునకాఱువేలునుహృదయస్థానంబునఁ- కఖగ
ఘఙచఛజఝఞటఠవర్ణగంబై ద్వాదశదళోపేతంబై శ్వేతవర్ణంబై-మరున్మం
దిరంబై త్వగింద్రియకారణంబై - యనాహతచక్రంబుదనరు - నందురుద్రున
కాఱువేలును-గంఠస్థానంబునందకారాదిషోడశస్వరగంబై -షోడశదళయు

తంబై నీలవర్ణంబై గగనస్థానంబై - శ్రోత్రకారణంబై విశుద్ధ చక్రంబలరు-
నందుజీవాత్మునకు సహస్రంబును-భ్రూమధ్యస్థానంబున-హంక్షమ్మను-వర్ణం
బులుగలిగి-ద్విదళలలితంబై -మాణిక్యవర్ణంబై -యంతఃకరణభవనంబై యా
జ్ఞాచక్రంబొప్పు- నందుబరమాత్మునకు సహస్రంబును -బ్రహ్మరంధ్రస్థానంబు
న మోంకారవర్ణకంబై సహస్రదళశోభితంబై -కోటిసూర్యప్రకాశమానంబై
ధీవిలయస్థలంబై - సహస్రారచక్రంబలరారు-నందు శ్రీగురుస్వామికి సహ
స్రంబును-శ్రీమద్దేశికోక్తాసనముద్రాలక్ష్యమంత్రధ్యానక్రమపూర్వకంబుగా
సమర్పించు సద్గురుభక్తుండు-జీవన్ముక్తుండగు- నట్లొప్పించునప్పుడు ॥ క॥ కుడి
యెడమనాడులందుఁ । నడుచున్వాయువులు వానినడుఁవడి వెలిలోఁ । బొడఁ
గనుచునెప్పుడు మెలఁగు । న్నడిమినడవనంటి నెమ్మనంబుకుమారా ॥ క॥ ఆ రెంటి
కినివిలక్షణ । మై రాజిల్లును సుషుమ్న యందమలాజ్ఞాం । భోరుహమున హం
సుండా । త్మారాముఁడు సర్వసాక్షియగుచు మహాత్మా ॥ గీ॥ అచల హంసరూప
మెచట సంభవమగు । నెచట సంచరించు నెచటనడఁగు । నదియెసుమిసుషుమ్న
యదియెపోద్విదళాబ్జ । మదిసుసూక్ష్మ దృష్టి నరయుమనఘ ॥ చ॥ అదియతిసూ
క్ష్మదృష్టియు దృగాద్యవసానపథంబు ధీమన । స్పదనము స్వప్రకాశము నసంగ
మునిర్విషయంబుగానన । ప్పదమున హంసనాదములభంగులఁ గూర్పఁదదంత
రంబునం । దుదయము నొందిచిత్కళమహోన్నతి వానినడంచు నెంతయుఁ ॥
గీ॥ భూరిహంసనాదపూర్వోత్తరారణి జనితచిత్కళాగ్ని ఘనత మెఱసి । స్వా
దివస్తువులను స్వస్వరూపంబుగాఁ । జేయకున్నె పైని జేర్చునపుడు ॥ క॥ అంగ
మునిర్మలబిందువు । లింగము నాదంబు పరమలింగాగమహా । సంగమె మంగళక
ళయని । లింగాంగులు దెలియుదురు చలింపనియుక్తిఁ ॥ గీ॥ అట్లుగానఁ గళ
యు హంసనాదంబులు । రూపమడచి తనదురూపుఁ జేసి । తానుదన్నుఁ గాంచు త
త్త్వంబునం దైక్య । మొందు బయలు బయల నొందినట్లు ॥ మ॥ కలహంసాన్విత
నాదబిందుకళలైక్యం బెప్పుడౌనప్పుడు । జ్వలకర్పూరశిఖిప్రణాశముగతిన్స
ర్వేంద్రియోపేతకా । నిలచిత్తంబులు శూన్యమై చనఁగఁ బానిర్వాతదీపోప
మా । చలసచ్చిత్సుఖవిగ్రహాత్ముఁడలరున్సంపూర్ణుడై యంతటన్ ॥ వ॥ ఇట్లు
హంసనాదబిందుకళలతో - సకలేంద్రియసమన్వితమనఃప్రాణంబులెప్పుడు-
విలయంబగునప్పుడయ్యవస్థ తురీయంబనియు- నున్మనియనియు- సహజా
మనస్కంబనియును - జెప్పనొప్పునట్టి పూర్ణనిర్వికల్పసమాధియం దద్వితీ
యాపరోక్షస్వయంప్రకాశమానాఖండ సచ్చిదానందస్వరూపపరమాత్మ

రామచైతన్యమాత్రుండవై - యుండుమనియుపదేశించి- వెండియునిట్లని యె॥సీ॥పరమహంసమును రేపగలుఁజింతింపంగబిందువిందందుఁగంపింపకుండు। దిశవిధప్రణవనాదములాలకింపంగఁ దుదనుఘంటానాద మొదవిమ్రోయు।బహులలక్షలక్ష్యముల్పరికించిచూడం గనురుచిరంబైస్వయంజ్యోతియొప్పు। యామద్వయంబుయోగారూఢుఁడై వానిధ్యానింపఁదన్మయత్వంబుగలుగు। నట్టియున్మనియందుమనోనిలములు। వివిధవిషయేంద్రియములతో విలయమొందు।నిదియెసూసర్వవేదాంతవిదితపరమ। రాజయోగంబుదేవతారాజవినుత॥వ॥ఇవ్విధంబునఁ బ్రతిదివసంబును-యామద్వయనియమంబు దప్పకనభ్యసించిన-నిర్మలనిశ్చలచి త్తవృత్తిగలపురుషునకు- షణ్మాసంబులకును-మందప్రజ్ఞునకుసంవత్సరంబునకు- గేవలమూఢాత్మునకుద్వాదశవర్షంబులకును-బరమసూక్ష్మతారకయోగసిద్ధియగునని యోగశాస్త్రంలవినంబడు-దివ్యజ్ఞానవిజ్ఞానసంపన్నుండైనయాచార్యునిసాన్నిధ్యంబునవసియించిసాష్టాంగభావాత్మశుశ్రూషలుగావించుచు- నిరంతరంబుసేవించుమహానుభావునకు-నిరంతరాయంబుగా -శీఘ్రకాలంబున-నిర్గుణబ్రహ్మసాక్షాత్కారంబగుసందేహింపవలవదు॥మ॥అనిబోధించిననాంజనేయుఁడు తురీయానందముంబొందిచు। య్యనసీతాలలనాశిరోమణికిసాష్టాంగప్రణామంబుచే। సెనటించుఁబరమేశ్వరుఁడుఁగృపచేశ్రీపార్వతీదేవికిఁ। వినుపింపన్విని రాముఁడేమనియెనావృత్తాంతముం జెప్పవే॥ వ॥అనియడుగుటయు॥చ॥ పరమదయాసముద్రగుణభద్రకరాంచితబోధముద్రభా । స్ఫురశతకోటిధా మజితకామబుధాంబుధిసోమవిస్ఫుర । న్నిరతిశయప్రభావఘననిర్మలభావమహోర్ధ్వభావశం ।కరహరిధాతృరూపచిదఖండకలాపజగత్ప్రదీపకా॥క॥జగదింద్రజాలకల్పక। సగుణాగుణరూపపరమసత్యకలాపా । నిగమాగమాంతవినుతా, త్రిగుణాతీతస్వభావదీపితభావా॥మాలిని॥ కలుషచయవిరామాఖండితాశేషకామా।సులభసుఖవిచారాసూరిచేతోవిహారా। విలయజననదూరావిశ్వరూపావికారా।సలలితశుభకీర్తిసచ్చిదానందమూర్తి॥

గద్య ॥ ఇతిశ్రీమన్నారాయణమహాదేవగురుకరుణాకటాక్షవీక్షణవిమలీకృతనిజహృదయకమలకర్ణికాంతస్సందర్శితాఖండసచ్చిదానందరసైకస్ఫూర్తిషట్చక్ర సీతారామమూర్తిపరశురామ పంతులలింగమూర్తిగురుమూర్తిప్రణీతంబైనశ్రీసీతారామాంజనేయసంవాదంబనుయోగశాస్త్రంబునంబుదారకయోగానుభవవిచారంబనునది॥ ప్రథమాశ్వాసము॥



సీతారామాంజనేయసంవాదము.

ద్వితీయాశ్వాసము.



క॥ శ్రీదత్తాత్రేయగురు। ప్రాదుర్భూతాపరోక్షపరమజ్ఞాన శ్రీదయితమహాదేవమ। హాదేవాచార్యవినమితామరవర్యా॥

వ॥ అవధరింపుము శ్రీమహాదేవుండమ్మహాదేవికిట్లనియె॥

క॥ శ్రీరాముఁడపుడు శ్రీసీ। తారామముఖంబుఁజూచితలయూఁచిమహా। కారుణ్యకటాక్షముచే। మారుతివరసుతునిఁగాంచిమందస్మితుఁడై ॥గీ॥ తెలిసెనయ్యసీతాదేవి దెలియఁజెప్పఁ। గలితతారకయోగప్రకారమెల్ల। నింకనీపయిఁ గరుణచేనెఱుకపఱతు। సాంఖ్యయోగంబువినుమాప్రసంగమనఘ॥ వ॥ సాంఖ్యామనస్కంబు-లుపనిషద్ప్రతిపాదకంబులందుఁ- దొలుతసాంఖ్యంబులేటపడవివరించెద-నిశ్చలచిత్తుండవై వినుమని-యిట్లనియె॥

—— బ్రహ్మస్వరూపనిర్ణయము. ——

సీ॥ ఏకమైపరమై విశోకమై సత్యమలోకమై వ్యాపకాలోకమగుచు। జ్ఞానమై జగదధిష్ఠానమై ముక్తినిధానమై మాయావిహీనమగుచు। నంద్వమై కేవలానందమై సంతతాస్పందమై శ్రుతిపద్మకందమగుచు। సారమై చిదచిదాకారమై యతినిర్వికారమై విగతసంసారమగుచు । జిలుగుమెలసుల* కలకలఁగుదికికొనుచు। మెలఁగుప్రకృతినిఁదగులకమిగిలివెలుఁగు। వెలుఁగులవెలుంగఁజేయుచుఁగలయవెలుఁగు। బరమపరిపూర్ణనిర్గుణబ్రహ్మమనఘ ॥ వ॥ అదిమఱియును॥ నిష్కారణమునిరీహము।నిష్కంపమునిష్క్రియంబునిష్కల్మషము న్నిష్కళిమునిష్కళంకము । నైష్కర్మ్యప్రాప్యనిర్గుణబ్రహ్మమగుఁ॥ క॥ దానాదానవిహీన। జ్ఞానాజ్ఞానాతిరిక్తనత్యానంద। జ్ఞానప్రధానతజ్ఞని॥ ధ్యానాధిష్ఠానమానిధానమదీనా ॥ ప్రస్థానత్రయవేద్యుఁడ। వస్థాత్రయసాక్షిసర్వవస్తుస్తోమ్మాంతస్థుండస్థిరవిశ్వభవస్థిత్యంతాద్దిమూ రివాయుతమారా. పంచచామరము॥ ఇలాజలానలానిలాంబరేందు భానుమండలో। జ్జ్వలాఖిలావిలామలాత్మజాలకాంతరస్థచం। చలాచలావిలాసశూన్యసంతతాపరోక్షచిత్కళాకలాపలాలితప్రకాశకుండతండగుఁ॥ క॥ ఆద్యుండపరిచ్ఛేద్యుఁడ। విద్యాధ్వాంతద్యుమణిసువిద్యాసాధ్యో। వేద్యుఁడుగర్కసతర్కా। భేద్యుండనవద్యుఁడ

* ఇచ్చోటకలకలఁగుకొనుచు-అనియొకపాఠముగలదు.

గుణభావాత్ముఁడజా ॥క॥ భూతానుభూతమిథ్యా। భూతాద్వైతమయపంచభూతోత్థజగ। జ్ఞాతానుస్యూతాజా। ద్వైతాత్ముఁడతండువాయుతనయమహాత్మా ॥క॥ భావాభావామయావి। ర్భావతిరోభావరహితభావుండన్యాభావస్వభావుఁడతులవి। భావసుపావకసుధాంశుభా ప్రదుఁడరయన్ ॥క॥ ఆప్తసుషుప్త్యవిలుప్తా। లిప్తవ్యాప్తప్రదీప్తలింగరహితసం। ప్రాప్తాప్రాప్తవిహీనసుప్తి యె సర్వప్రపంచసాక్షిమహాత్మా ॥క॥ వ్యక్తంబవ్యక్తాది। వ్యక్తావ్యక్తాతిరిక్తమగుబ్రహ్మముదా। ప్రాక్తనకృతభాక్తనుయుత। భోక్తనుసతతంబుసాక్షి పొలికఁజూచున్ ॥గీ॥ జాగ్రదాదివినిగ్రహానుగ్రహప్ర। తిగ్రహాసమగ్రజాగరూకాగ్రహోగ్ర। విగ్రహార్యగ్రసాభాసవిశ్వహేతు। ధీప్రకాశకుఁడతఁడసందేహమేల ॥గీ॥ ఇదియునదియునట్టిదిట్టిదింతంతని। పలుకరాని దెద్ది బ్రహ్మమదియె। యిదియునదియునట్టిదిట్టిదింతంతని। యరయు తెలివియదియె యవియునదియె ॥గీ॥ అట్టిపరిపూర్ణతత్త్వమై నట్టినేను। పూర్వకల్పాంతమునఁ నీయపూర్వవిశ్వ। జననమునకుం గోరుచునిదంజనుఁడనగుచు। నద్వయుఁడనై వెలుంగుదు నాంజనేయ॥

మాయాస్వరూపనిర్ణయము.

గీ॥ అట్టినాయందనాదిగానాత్మశక్తి। యలరునవ్యక్తనై జగదాదియగుచుఁ। గలితమృత్తికయందున్న కలశశక్తి। యేర్పడకకుంభహేతువై యెనసినట్లు ॥సీ॥ వటబీజమునమహావటమహీరుహశక్తియుజ్జ్వలవహ్నియందుష్ణశక్తి। యింద్రజాలకునియందెపుడుమాయాశక్తికలితోపలములందుఁగఠినశక్తి। సలిలజాతములందు సలలితద్రవశక్తిపవనంబునందతిస్పందశక్తి। పొరిశుక్లశోణితంబుల యందుఁగనుశక్తితగుశరీరములఁజైతన్యశక్తి। దనరియవ్యక్తమగుచుఁదత్సన్నిధాన। మైయధిష్ఠానమున కంటెనని తరంబు। నగుపగిది నెప్పునాయందునాత్మశక్తి। యేర్పడకనన్యమై విశ్వహేతువగుచు॥ సీ॥ సత్తుగాదాత్మవిజ్ఞానంబుచే నెందభావమై బాధింపబడుటవలన। నెలమినసత్తుగాదే నజ్ఞుఁడనటంచునజ్ఞానభూతమైయలరుచునికి। సదసత్తుగాదు విచారింపలేదట్టి ద్రవ్యంబుగడు విరుద్ధంబుగాన। నిరవయముగాదు నిఖిలజగత్స్వరూపముచే తమిగులనేర్పడుటవలన। సావయవమును గాదు దృశ్యము సుషుప్తియందడంగినఁదా నశూన్యంబుగామి। నానరనుభయాత్మకముగాదయుక్తమగుట। నాంజనేయమదీయమాయాతమంబు॥గీ॥ అరయనాయున్కికల్ల యెవేళనయున్కి। లేదుగానమద్భిన్నంబుగాదవిద్య। ప్రకృతియజ్ఞానమని

శల్కంబు పటువలనం గానుమదభిన్నమును నాయనాదిమాయ ॥క॥ భిన్నాభిన్నము గాదని । యెన్నంగా నెల ప్రకృతి యిట్లు గుటనుసం । పన్నులనిర్వాచ్యంబని మున్ను గణించిరి సమస్తమును దెలిసి సుతా ॥గీ॥ అనుభవజ్ఞానదృష్టి చే నరయ దురచ్ఛ । మొగి ననిర్వచనీయమ మానుక్తిదృష్టి । చేత లౌకికమయ దృష్టి చేన నంతామగుచు దలంపమదీయ మాయాతపంబు ॥సీ॥ త్రాడు భుజంగమై స్థాణువు పురుషుడై రాజితశుక్తి రజతమగుచు । మరుమరీచికలు నిర్మలసలిలంబులై తోచెడిమిన్న సితమై లోచుపగిది । సద్వయామల సచ్చిదానందమయుండనై తగు నేనుమిగుల నెద్దాని వలన । దోలు తనసజ్జడ దుఃఖాత్మకమ్ములై సజగమ్ములై కనుపించు జనుల కెల్ల దృఢతరాద్వైతవిజ్ఞానదృష్టి చేత । బండితులు పూర్ణనిర్గుణబ్రహ్మమయుడ । నై ననుంగాంచినంత నెయ్యది యభావ । మగు నదియనూనమదీయ మాయాతమంబు ॥వ॥ అదిమఱియును — సర్వభూతసుషుప్తిసమష్టిరూపంబును — సమస్తప్రపంచవాసనామయంబును — సత్త్వరజస్తమోగుణాత్మకంబును. స్వాంతగుప్తానంతకోటిజీవసంఘాతంబును — కేవలజడంబును — మోహాత్మకంబును. సకలజగదుపాదానకారణంబును — నవిద్యావ్యక్తతమస్సుషుప్తిప్రకృతిప్రళయప్రధాన మాయాజ్ఞానాదిశబ్దవాచ్యంబునై యొప్పాచుండుమనని వెండియు ॥ గీ ॥ ఆదిమధ్యాంతశూన్యమైనట్టి ప్రకృతి । యాదిమధ్యాంతములు లేనిదయ్యు నేని । యాదిమధ్యాంతరహితాద్వయాత్మనగును । నాదిమధ్యాంతములు కల్గనావరించు ॥క॥ కవియనమ్మా ల ప్రకృతియు । ద్వివిధయగు మాయ యనవిద్యయనంగనా । ద్యవిమలసత్త్వాత్మికయగు । నవిమలసత్త్వప్రధానయగు నన్యతగన్ ॥గీ॥ అమలసత్త్వప్రధానమైనట్టి మాయ । యందు దానికధిష్ఠానమైన నేను । ప్రతిఫలించితి మేఘసంగతజలములమించి యాకాశమమర బింబించినట్లు ॥క॥ మాయా ప్రతిబింబంబును మాయాధిష్ఠానపరము మాయయుం గూడన్ । మాయావిన్నైనయీశుడ । మాయికుడగు నతడు బ్రహ్మమయుడై యుంటన్ ॥క॥ ఆయీశ్వరుండ నేనా । మాయయొసీతావధూటిమదితలంపమహా । మాయుడ నయ్యు వశీకృత । మాయుడనై యవతరింతుమహినిట్లనఘా ॥వ॥ ఇట్లు శుద్ధసత్త్వప్రధాన మాయోపాధికుండును సర్వేశ్వరుండును నైన నేను వశీకృతమాయుండనగుటం జేసి జగంబులు సృజియించి తద్రక్షణంబు కొరకు — దొల్లి మత్స్యకూర్మవరాహనారసింహవామనపరశురామాదవతారంబులు ధరియించి దుష్టనిగ్రహశిష్టానుగ్రహం

బునుంగావించి- నిప్పుడు శ్రీరామరూపంబుచే నవతరించి రావణ కుంభక ర్ణాదిరాక్షసులసంహరించి భూభారంబునివారించితి నింకనిటమీఁదట బలరామకృష్ణబుద్ధకల్కిరూపంబుల నేనవతరింపంగలవాఁడ నాచరిత్రంబులులోకత్రయపవిత్రంబులు భవలతాలవిత్రంబులై యొప్పునని చెప్పి వెండియు॥

ఈశ్వరనిర్ణయము.

చ॥ గురుఁడుహిరణ్యగర్భుఁడని కొందఱుగొందఱిలనష్టావిరాట్పురుషుడటంచు గొందఱు బుధప్రభుఁడంచుముకుందుఁడంచుఁగొందఱుశివుఁడంచుఁగొందఱు వినాయకుండంచును గొందఱుంబరాపరపరనన్నెఱుంగకయుపాస్తియొనర్పుదురజ్ఞులై ధరన్॥ గీ॥ వినుము నేనువిశ్వమునకునుపాదాన। కారణమునిమిత్తకారణంబు। నగుచునూరనాభిపగిదినొప్పుదునింకఁగార్యములను నేనకఁపివరేణ్య॥ వ॥ ఇట్లు సర్వేశ్వరుండయిన నాకు - నవ్యాకృతంబైవమహానందమయకోశంబైన - సమస్తభూత సమష్ట్యజ్ఞానంబుకారణశరీరంబు - మహాసుషుప్తియవస్థ-బ్రహ్మాది స్తంబపర్యంతంబులయిన సకలభూతంబులవయవంబులు - జగదుత్పత్తిస్థితిలయంబులు వ్యాపారంబులు వేదశాస్త్రంబులు నిశ్వాసంబులై యొప్పునని చెప్పివెండియునిట్లనియె॥ గీ॥ మలినసత్వప్రధానయానలయవిద్య। దానియందు నధిష్ఠానమైన నేను। ప్రతిఫలించితిఁగలశసంగతజలముల। సాభ్రనక్షత్రఖచ్ఛాయచందమునను॥ క॥ జీవుండగునాతఁడవి। ద్యావశుఁడైస్థూలసూక్ష్మ తనువాసనలన్। భావించుచు సేవించుచుఁ। గేవలమూఢప్రవృత్తి గ్రీడించుమెయిన్॥ గీ॥ అతఁడు ప్రాజ్ఞుఁడనఁగనానందమయుఁడనఁ। బారమార్థికుఁడనఁబరగుచుండు। వ్యష్టికారణాంగవశుఁడై సుషుప్తిను। ఖానుభూతిమరిగియనిలతనయ॥ వ॥ ఇట్లవిద్యయు-నవిద్యాప్రతిబింబంబును - దదధిష్ఠానచైతన్యంబునుంగూడి-జీవుండనంబరఁగు-నాజీవునకానందమయకోశసఙ్ఞికంబయిన-వ్యష్ట్యజ్ఞానంబుకారణశరీరంబు-సుషుప్తియవస్థయగు - నారెంటియందునభిమానంబుగల యతండు - ప్రాజ్ఞుండనసొప్పు - నతనికింత మాత్రంబుచేత జీవత్వంబు - పర్యాప్తంబుగామింజేసి-తదీయాదృష్టసహాయపూర్వకసూక్ష్మశరీర సృష్టిప్రకారంబుచెప్పెద-వినుమనియిట్లనియె॥ గీ॥ అమలసత్వప్రధానమాయాసమన్వి। తేశ్వరుడనగు నేనుసృష్టీచ్ఛ చేతఁ। బూనివీక్షించితితమఃప్రధానమాయనఖిలచేతనకర్మసహాయముగను॥ వ॥ ఇట్లుచూచిననాతమఃప్రధానసమస్తష్ట్యజ్ఞానావచ్ఛి

న్న చైతన్యంబువలన-శబ్దగుణాకాశంబును - నయ్యాకాశావచ్ఛిన్న చైతన్యంబువలన స్పర్శగుణకానిలంబును నయ్యనిలావచ్ఛిన్న చైతన్యంబువలన-రూపగుణకానలంబును నయ్యనలావచ్ఛిన్న చైతన్యంబువలన - రసగుణకజలంబును - నజ్జలావచ్ఛిన్న చైతన్యంబువలన - గంధగుణకపృథివియునుంబుట్టె -నివియపంచీకృతసూక్ష్మభూతంబులనియును- బంచతన్మాత్రలనియును జెప్పంబడు - నీభూతపంచకప్రత్యేకసత్త్వగుణార్ధంబులవలనఁ - గ్రమంబునదిగ్వాతార్కప్రచేతోశ్వినీదేవతాసమన్వితశ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణంబులుజనియించె - మిగిలినసత్త్వార్థసమష్టివలనఁ - జంద్రవాచస్పతిరుద్రక్షేత్రజ్ఞదేవతాయుక్తమనోబుద్ధ్యహంకారచిత్తంబులుసంభవించె - నవ్వియదాదిపంచకరజోగుణార్ధంబువలన - వరుసందోడన - వహ్నీంద్రోపేంద్రమృత్యుప్రజాపతిదేవతాసమేతవాక్పాణిపాదపాయూపస్థలుజన్మించెదక్కినరజోగుణార్థసమష్టివలన - విశిష్టవిశ్వకర్తృ - విశ్వయోన్యజయదేవతాక - ప్రాణాపానవ్యానోదానసమానంబులుద్భవించె - నివ్విధంబుననుత్పన్నంబులైన - జ్ఞానేంద్రియపంచకంబును - నంతఃకరణచతుష్టయంబును - కర్మేంద్రియపంచకంబును - బ్రాణాదిపంచకంబునుంగూడియేకోనవింశత్యవయవంబుల లింగశరీరంబుగలిగె - నీసూక్ష్మదేహంబువృక్షవనంబులభంగి - నొక్కటివ్యష్టియనియును - సవర్ణంబునుసమష్టియనియునుం జెప్పనొప్పు - వీనికివ్యష్టిసమష్టిస్వప్నంబులవస్థలగు - వీవ్యష్టిసూక్ష్మాంగస్వప్నంబులయందాప్రాగ్జ్ఞుండభిమానియై - ప్రాతిభాసికుండును స్వప్నకల్పితుండును - తైజసుండుననంబ్రవర్తిల్లు-నాసమష్టిసూక్ష్మకాయస్వప్నవిశిష్టుండనై - యీశ్వరుండనైననేను-హిరణ్యగర్భుండును - సూత్రాత్మకుండును - బ్రాణుండుననన-సర్వజీవోపాస్యుండనై యుండుదు-నీసూక్ష్మసృష్టి తెలియంగెంరకస్థూలప్రపంచప్రకారంబువినుపించెద- వినుమని యిట్లనియె॥ సీ॥ తతతమోగుణకభూతములనైదింటినిగ్రమముచే రెండుభాగములు సేసి । తొలుతఁబంచార్థాంశములఁబూని వేర్వేరఁ దునియలునాల్గుగానవుపఱచి । ముఖ్యార్థముల శేష॥భూతఖండచతుష్టయముల నొండొంటనెయ్యమునఁగూర్చి । బంచీకృతంబులై పటుతరస్థూలంబులైయభివ్యక్తంబులయ్యె నొకట-। వాయునందనవినుమింకవానివలన । నఖిలజగములు నానాచరాచరములు । బహువిధాన్నంబులునుఘటపటగృహాది ।సకలదృశ్యపదార్థముల్సంభవించె॥వ॥ఇట్లుగగనార్థంబున-వాయుతేజోజలభూభాగం

బులను - ననిలార్థంబున-నాకాశనలసలిలేలాంశంబులను - బావకార్థం బువలన-నఘన్వమారతోయఘరణీఖండంబులను - నీరార్ధంబున-వియన్మరుత్కృశానుధాత్రీశకలంబులను - ధరార్థంబున-వ్యోమపవనాగ్న్యుదకంబులతునియలను - జీవాదృష్టసహాయంబుచేతంగూర్చినక్రమంబుచేత-శబ్దగుణకంబయినయాకాశంబును - శబ్దస్పర్శగుణకంబైనపవమానంబును - శబ్దస్పర్శరూపగుణకంబైనయగ్నియు-శబ్దస్పర్శరూపరసగుణకంబయిన-యంబువులను-శబ్దస్పర్శరూపరసగంధసమేతంబైనధరణియును - బంచీకృతంబులై - మహాస్థూలంబులై - యభివ్యక్తంబులయ్యె - నిమ్మహాభూతంబులవలన-నతల - వితల - సుతల - రసాతల - తలాతల - మహాతల - పాతాళ-భూలోక-భువర్లోక-స్వర్లోక-మహర్లోక-జనలోక-తపోలోక-సత్యలోకంబులను-జతుర్దశభువనంబులను - దత్తల్లోకోచిత జరాయుజాండజస్వేదజోద్భిజ్జరూపచతుర్విధభూతగ్రామంబులును - దత్తత్ప్రాణియోగ్యాన్నపానాదికంబులును - ఘటపటాదిసర్వపదార్థంబులునుసంభవించె - నింతపట్టునుం గూడిస్థూలప్రపంచంబగు - వీనికివ్యష్టిసమష్ట్యాత్మకంబైనబాగరంబవస్థయగు-నందొక్కొక్క-వ్యష్టిస్థూలశరీరజాగరంబులయందాలింగదేహోపాధికుండయిన - తైజసుండభిమానంబుచేసి - చిదాభానుండన - వ్యావహారికుండన - విశ్వుండనసొప్పు - హిరణ్యగర్భుండనైననేను! నమష్టిస్థూలజాగ్రజ్జాగ్రద్విశిష్టుండనై - వైరాజనుండన - వైశ్వానరుండన - విరాట్పురుషుండన-సకలజగదారాధ్యుండనై-ప్రకాశించుచుండుదు. మఱియును॥

విరాట్పురుషనిర్ణయము.

చ॥ ధరణిపదంబులుగా దివితతంబగుమస్తకమంతరిక్షముగా। సురుచిరనాభిచండ కరసోములులోచనముద్దిశల్ శ్రుతు। ల్వరదహానుండు నెమ్మొగము వాయువు ప్రాణములుగా న్మహావిరా। ట్పురుషుడనైననాకుంగపిపుంగవ విశ్వశరీరిసాటజేగా॥ సుగంధివృత్తము॥ దారుణీసురుల్ముఖంధాత్రిపుల్భుజంబులో। సూరివైశ్యులూరువుల్సశూద్రులంఘ్రులుస్మహో। భూరుహపకౌషధీలతాళిభూరిరోమములివ్విరా। ట్పూరుషుండనైననాకుబోధశుద్ధమానసా॥ పనమయూరము॥ శైలములుశల్యము లుసన్నదులునాడీ। జాలములువార్ధులుపిచండముత్రిసంధ్యా। కాలము లుచేలములుకాలజలదాళుల్। ల్వాలములుప్వత్వతసువతీ నగునాకుగా॥ శా॥ అధారంబిలయ్యై జలంబుమణిపూరాంభోజమ్మై వహ్నియుగా। స్వాధిష్ఠానముమనాహతంబనిలమై చంచద్విశుద్ధంబు

ఖ॥ బ్రైథీమానసరూపకప్రకృతియాజ్ఞాబ్జాత్మసై యొప్పున! ర్వాధారోన్న
తపశ్శ్వసూర్తినగనాకాదిత్యసంప్రాజితా॥ క॥ మేరువగుబ్రహ్మదండియు
నారయఁగాఁ దక్షిణోత్తరాయణములుసోం। పారనిడాపింగళలో। సూరిప
రమపదముపరసుషుమ్నకుమారా॥ సీ॥ అతలంబుపదములు వితలంబుగుల్భము
ల్సుతలంబుజంఘికల్సుజననివహా। నుతరసాతలముజానువునుదారుణమహా
తలమూరువులుతలాతలముకటియు। నాగలోకముమహోనాభ్యధోభాగంబు
భూభువర్లోకములునునాభి। జఠరవత్షంబులుసరిమహర్లోకంబుకం
ఠంబునుజనలోకంబుముఖము। మఱితపోలోకమరయభ్రూమధ్యమంబు। స
త్యలోకంబువిపులమస్తకముసుమ్ము। విశ్వరూపధరుండవై వెలయుసాకు। జ
లనిధిగభీరవీరకేసరికుమార॥ వ॥ ఇట్లుసర్వాధిష్ఠానకంబును- సర్వపరిపూర్ణంబు
ను-నామరూపగుణధర్మకర్మవికారరహితాఖండసచ్చిదానందపరబ్రహ్మంబు
ను నైన నేను-సమష్టికారణసూక్ష్మస్థూలశరీరోపాధివిశిష్టత్వంబువలన - న
వ్యాకృతుండన-హిరణ్యగర్భుండన - విరాట్పురుషుండన- సకలజీవోపా
స్యుండనై ప్రకాశింపుదు- మఱియును-వ్యష్టికారణసూక్ష్మస్థూలదేహోపా
ధితాదాత్మ్యాభిమానంబువలనఁ-బ్రాజ్ఞుండనఁ-తైజసుండన-విశ్వుండనఁ-సు
షుప్తిస్వప్నజాగ్రదవస్థలనుభవించుచు - నజ్ఞానవశుండనై -జీవుండననీశ్వ
రోపాసకుండనై ప్రవర్తించిన చందంబునందోపుదు- నీజీవేశ్వరతత్త్వం
బులవిద్యాకల్పితంబులయ్యవిద్యకశవిషాణ- వంధ్యాపుత్ర- గగనారవిందం
బులభంగి-నాయందు-సన్నారింగినభావంబగు- నట్లుగావున-నింకజీవేశ్వ
రైక్యంబుపదేశించెద-సావధానచిత్తుండవై యాకర్ణింపుమని - యాత్మా
రాముండాంజనేయునకిట్లనియె॥ .

జీవేశ్వరైక్యోపదేశము.

క॥ కలశాంబుదములఁబద్ధత। జలములగడద్రోయసాకసముప్రతిబింబం
బులు లేమి నొకటి యైయు। న్నులనుండునఖండమై యనూతంబగుటన్॥
క॥ ఆవిధమునఁదనువులమా। యావిద్యలఁబోలఁగద్రోయనంతటిలోనన్
జీవేశ్వరులు వెలుంగమిఁ। గేవలతత్త్వంబు వెలుగుఁగీశాధీశా॥ వ॥ అదియెట్లం
టేని॥ క॥ కలశజలప్రతిబింబం। బులకుపిలక్షణమసంగమునమూతంబై। య
లరుఘటాకాశముదన్। జ్ఞులకుమహాకాశమదియొనుమివివరింపన్॥ గీ॥ క్రమ
ముతో స్థూలసూక్ష్మకారణములకును। సుకరజాగరణస్వప్నసుషుప్తులకును। బ్రబ
లురగుఋశ్వతైజసప్రాజ్ఞులకును। లక్షణవగుసాక్షి ఒడుసాక్షియగుచు॥ గీ॥

అతఁడు కూటస్థుఁడన బ్రత్యగాత్ముఁడనఁగ నక్షరుండనఁ బురుషుండనంగ సాక్షి
యనఁగ విలసిల్లుఁ దా బరమాత్ముఁడగుచుఁ బ్రకృతిపురుషులనంటక పరమపురు
ష॥ క॥ జలరజలప్రతిబింబం। బులకు విలక్షణమసంగమున మూర్తంబై। యల
రు మహాకాశము కే। వలమై వలమై కపిప్రవరభావజ్ఞా॥ క॥ జీవసమష్టి తనుత్రిత।
యావస్థాత్రితయములకు నఖిలాత్మకమా। యావిప్రాణవిరాట్పురు। షావలి
కిన్సాక్షియై పరమాత్ముండొప్పు॥ గీ॥ అతఁడు పరమాత్ముఁడన బ్రహ్మంబనంగ
నలఘుపరిపూర్ణచైతన్యమనఁగ నొప్పు। నిర్వికల్పుఁడసంగుండు నిర్వికారుఁ।
డద్వితీయుఁడనంతుఁడై యాంజనేయ॥ వ॥ అట్లుగావున॥ సీ॥ కలశమేఘములఁద
ద్గతజలంబులఁ దదీయప్రతిబింబద్వయంబు నొకటఁ। గడకుఁ ద్రోచిన ఘటాకా
శమహాకాశములకు నేకత్వంబు గలిగినట్లు। వ్యష్టిసమష్టి దేహములకు ధీమాయ
లను జీవపరమేశులను విచార। దృష్టిచేఁగనిని వేధించిన యెడఁ బ్రత్యగాత్మ న
కప్పరమాత్మ నకును। సమరసైక్యంబు ఘటియించు సిద్ధమనుచు। నిఖిల వేదాం
తశాస్త్రముల్నిశ్చయించు। గురువులిట్లుపదేశింపుదురు బుధులకు। ననఘ
యిది యొమదీయ దివ్యాశయంబు॥ కావున॥ సీ॥ పరఁగ శరావకుంభకనానారూప
ముల్ద్రోచి మన్నొకటిగాఁ జూచినగిది। ఘటతటాకముల నొక్కటని వేధించి।
తద్గతజల మొకటిగాఁ గాంచు కరణి। దీపప్రదీపవర్తీయుగమ్ము డంచిత తైజంబు
నొకటిగాఁ దెలియు భాతిఁ। గలశగృహంబులఁ గడమంచి వానిలోఁ గలమింటి
నొకటిగాఁ దలచు రీతి। బాధ్యజీవేశ్వరద్వయోపాధియుగము- ప్రాకట వివేక
దృష్టినిరాకరించి- తనరు పరిపూర్ణ శుద్ధచైతన్యమొకటి - గా విలోకింపవల
యు మేధావియనఘ ॥ వ॥ ఇట్లు వ్యష్టిశరీరావస్థాత్రితయంబును- విశ్వతైజస
ప్రాజ్ఞనామకంబైన జీవచైతన్యంబును - గించిజ్ఞత్వకర్తృత్వభోక్తృత్వాది
గుణంబులనుగూడి-త్వంపదావాచ్యార్థంబు- దేహత్రయవిలక్షణంబును-స
వస్థాత్రయసాక్షియుఁ-బంచకోశవ్యతిరిక్తంబును- సచ్చిదానందస్వరూపం
బును నైన-కూటస్థచైతన్యమాత్రంబు త్వంపదలక్ష్యార్థంబు- సమష్టిశరీరావ
స్థాత్రయాత్మకమైన మాయయును- వైశ్వానరహిరణ్యగర్భావ్యాకృతనా
మకంబులైన- మాయాప్రతిబింబేశ్వరచైతన్యంబులు-సర్వజ్ఞత్వ- సర్వేశ్వర
త్వ -సర్వాంతర్యామిత్వాది- గుణంబులనుగూడి-తత్పదవాచ్యార్థంబు దేశ
కృత-కాలకృత వస్తుకృత- పరిచ్ఛేదశూన్యంబును- స్వజాతీయవిజాతీయ-
స్వగతభేదరహితంబును-సత్యజ్ఞానానందస్వరూపంబును- నయిన పరిపూర్ణా
ద్వితీయబ్రహ్మచైతన్యమాత్రంబు- తత్పదలక్ష్యార్థంబగు- విరుద్ధధర్మకంబు

లై న-వాచ్యార్థంబులతో- లక్ష్యార్థంబులకైక్యంబుసంభవింపదట్లుగావున నొక్క దేశంబున- నొక్క కాలంబున - నొక్క రూపంబుననున్న పురుషుని వేఱొక్క దేశంబున-మఱియొక్క కాలంబునఁగొండొకరూపంబు చేనుండంగనుంగొని తద్దేశ-తత్కాలతదవస్థావిశేషంబులను- నేతద్దేశైతత్కాలైతదవస్థావిశేషంబులను గణించిలక్షింపకలక్ష్యభూతుండయినయతండితండని- యొక్కనింగానెఱింగినతెఱంగున-జహదజహల్లక్షణచేత మాయికంబులయి-మిథ్యాభూతంబులయిన-యుభయవాచ్యార్థంబులని షేధించి-ద్వివిధలక్ష్యార్థచైతన్యంబుల-నైక్యంబు దెలియుమిదియ- యనిపదార్థంబిదియెజీవేశ్వరైక్యజ్ఞానం- బిదియెమహావాక్యార్థజ్ఞానంబింకజీవబ్రహ్మైక్యంబుపదేశించెద-నాకర్ణిపుమనిమఱియునిట్లనియె॥

—— జీవబ్రహ్మైక్యోపదేశము. ——

సీ॥ గగనరజ్జుస్థాణుమృగతృష్టికాశుక్తితతులాదిమధ్యమాంతములయందు- స్వస్వభావములచేవసియించియన్నియువరుసలోనజ్ఞానవశమువలన-నీలతాహిమనుష్యనీరరౌప్యంబులై కనుపట్టివివరించికాంచునెడలఁ- గల్పితరూపముల్గడుమిథ్యలయిపోవఁదత్త్వంబులయినచందముననాత్మ ఁ- డయ్యునతఁడుసి నాద్యవిద్యాత్మశక్తి - వలనజీవుడై లోఁచికేవల నిజస్వ రూపమునెఱుంగుచోఁబూర్వరూపముడిగి- యద్వయానందమూర్తియై యలరుననఘ॥వ॥ఇవ్విధఁబునరజ్జజ్ఞానంబువలనరజువునందు భుజంగంబారోపితంబయియాప్తవాక్యంబుచేతఁదత్సర్పభ్రాంతివినాశంబగుచుండ రజ్జువురజ్జువయినతెఱంగుననఖండసచ్చిదానందస్వరూపుండాత్మజ్ఞానంబువలనఁదనకుదానజీవుండై లోఁచియనంతరంబున శ్రీగురువాక్యంబు చేతనీవుజీవుండవుగావుపరిపూర్ణచైతన్యమాత్రుండవని యెప్పుడుబోధితుండగు నప్పుడాతండుదేహేంద్రియప్రాణమనోబుద్ధిచిత్తాహంకారాత్మభ్రాంతినివర్తించుచుండ ప్రత్యగభిన్నాద్వితీయ బ్రహ్మచైతన్యమాత్రుండగునిది జీవబ్రహ్మైక్యంబింకమోంకారస్వరూపంబెఱింగించెదవినుమనియిట్లనియె॥

—— ఓంకారస్వరూపనిర్ణయము ——

సీ॥ఘనతరదేహజాగ్రద్విశ్వవైరాజసులకారమాత్రమోసుగుణధుర్య- తనువిగ్రహస్వప్నతైజససూత్రాత్మకులునుకారార్థమోలలితచరిత। పృథులకారణసుషుప్తిప్రాజ్ఞసర్వేశ్వరుల్మకారార్థమోరుచిరవర్ణ సంతతపరిపూర్ణ సచ్చి

దానందాత్మతత్త్వమోంకారమోంసత్త్వమూర్తి। యట్లుగావునవర్ణత్రయా త్మంకబునాత్మ స్వరూపకమైనవాచ్యార్థమగును।గానశ్రవణవస్వరూపు డనేనటం చు దెలిసిభావింపవలయునిర్మలనిచార॥వ॥ఇట్లు దేహత్రయావస్థాత్రయతాప త్రయసుఖత్రయకర్మత్రయకర్తృత్రయబుద్ధిత్రయశ్రద్ధాత్రయధృతిత్రయ గుణత్రయశక్తిత్రయకాలత్రయలోకత్రయ దేవత్రయమూర్తిత్రయవృత్తి త్రయస్థానత్రయజీవత్రయేశ్వరత్రయనిరక్తిత్రయభక్తిత్రయ దీక్షాత్రయ నేత్రత్రయలక్ష్యత్రయ జ్ఞానత్రయ మండలత్రయముక్తిత్రయాత్మకంబైన వర్ణత్రయంబారోపితంబైనవాచ్యార్థంబుగావున నేతత్సర్వంబును గ్రసంబు ననకారంబు - మకారంబునను కారంబు మకారంబునను మకారంబు నోం కారంబు నందును బ్రవిలాపంబు నొందించి యంతటఁ దత్ప్రవిలాపంబును విశ్వాధిష్ఠానంబును-బరిపూర్ణంబును - దురీయంబును-నక్షరంబును-లక్ష్యా ర్థంబునునైన-శుద్ధోంకారమాత్రంబుగా నవలోకించి నిరంతరంబును-నత్స్వ రూపమాత్రుండవై ప్రకాశింపుము॥మ॥ అనిబోధించిననాంజనేయుఁడపుడా త్మారాముని ంజూచియో। యనఘా యేవరయుక్తిచే నొకటవాచ్యార్థంబుఁ బ్రోత్రోచియం। తనెలక్ష్యార్థముచూడఁగావలయునందంబొప్పనాయుక్తి హా। చ్చినమూర్తిన్విసుపింపుభక్తవరదా శ్రీరామసీతాపతీ॥ క॥ అనితనపదప ద్మములకు। ఘనభక్తినివందనములుగావించుమహా। త్మునిహనుమంతునిఁగ నియి।ట్లనియెఁ శ్రీరామచంద్రుఁడానందమునన్॥

పంచకోశనిర్ణయము.

సీ॥ అన్నజసంభూతమన్నవర్ధితమగుతనువన్నమయకోశమనఁగ నొ ప్పుఁ। బ్రాణకర్మేంద్రియపంచకంబులుగూడివనుప్రాణమయకోశమనఁగఁద నరు। జ్ఞానేంద్రియోపేతమానసచిత్తంబులనుమనోమయకోశమనఁగఁజెల్లు శ్రవణాదికరణపంచకసమన్వితబుద్ధివిజ్ఞానమయమన వెలయుచుండు॥ మో హజప్రియమోదప్రమోదవృత్తి। సంయుతోరుసమస్తదృశ్యప్రపంచ। కా రణానాద్యవిద్యాంధకారపటల। మంచితానందమయకోశ మనఁగఁదనరు॥ సీ॥ మహనీయకలితాన్నమయకోశమగునాత్ముఁడనిపల్కుదురు కొందఱజ్ఞు లగుచు। మహితేంద్రియప్రాణమయకోశమగునాత్ముఁడనిపల్కుదురుకొం దఱజ్ఞులగుచు।మంజులతరమనోమయకోశమగునాత్ముఁడనిపల్కుదురుకొం దఱజ్ఞులగుచు। మానితవిజ్ఞానమయకోశమగునాత్ముఁడనిపల్కుదురుకొం దఱజ్ఞులగుచు। సుషుప్తియందేమియు లేదనిపల్కుదురుకొందఱజ్ఞులగుచు। సర్వశూన్యస్థితి। యాత్ముఁడనిపల్కు

దురుకొందఱుజ్ఞులగుచు । రూఢినానందమయకోశరూపుఁడగుచు ।హృత్తు, డనిపల్కుదురుకొందఱజ్ఞులగుచు॥ మఱియును క॥ పరమాణువనుచుమధ్యమ । పరిమాణుండనుచువిభుఁడుపరుఁడనుచుమునిఁ ధరఁగొందఱువాదింతురు పరిపూర్ణాత్ముఁడనియెఱుఁగుప్రాజ్ఞతలేమిన్॥గీ॥ మఱియుఁజిద్రూపుఁడనుచు గొందఱుగణింతు । రలఘుచిదచిత్స్వరూపకుండంద్రుగొంద ।ఱరసిసద్రూపుఁడనుచుగొందఱువచింతు । రాత్మ నెఱుఁగకనిజవిమోహాంధులగుచు॥ క॥ కావునసచ్చిత్సుఖమయ । భావాతీతాద్వయాత్మపరతత్వముసం । భావించితెలియఁజెప్పెదఁ । గేవలమతిచేగ్రహింపుకీశాధీశా॥

పంచకోశనిరాకరణవిచారము.

మహాస్రగ్ధర॥ ఘటముఁ వీక్షించువాఁడే గతిని వటముదాఁగాక వేఱైన భంగిం। బటుదేహద్రష్టనై చిత్పరమసుఖమయబ్రహ్మమై నట్టినేనె। న్నట్టికిన్ దృశ్యంబుమాభ్రయానగరసమమసన్మాయరూపాత్మకంబుం। గుటిలావిద్యాకృతంబౌకులదమగుతమాకోశముంగానువత్సా॥మ॥ సమత్నే నునెఱుంగు చందమునసీసర్వేంద్రియప్రాణచి। త్తమనోహంకృతులంగనుంగొనుచుఁజైతన్యంబునై యొప్పనే। సుమరుత్పుత్రతదింద్రియాదికము నెందుంగానునాకింక। లక్ష్యములౌవానినిజప్రణాశములుజాగ్రత్స్వప్నులందారయన్॥ వ॥ అదియునుంగాక॥ సీ॥ నామందిరంబిదినానువర్ణంబిదినాతల్పమిదియని నరుఁడుదాను। దన్మందిరసునర్ణతల్పంబులకువిలక్షణసాక్షినై యవిగానిపగిది। నాశరీరంబిదినాయింద్రియమునివినాప్రాణమిదియిది నామనంబు। నాయహంకృతియిదినాబుద్ధియిదియనిబహువిధదృశ్యరూపముల నెల్ల। నాయదియటంచుఁదెలిసినిర్ణయముసేయు । నేనుడత్తచ్ఛరీరాదినిఖిలవస్తు । సంఘమునకు విలక్షణసాక్షియగుదుఁ। గానియందొదియునుగానువానరేంద్ర॥ గీ॥ బుద్ధ్యహంకారములతోడిపొందుగలిగి । నేనునేననువాఁడను నేనుజుమ్ము। నేను నేననువాఁడను నేనటంచుఁ। దెలియఁబడువృత్తినెఱిఁగెడి తెలివినేను॥ సీ॥ శ్రవణేంద్రియంబుచేవివిధశబ్దంబులు నేర్పరించియెఱుంగు నెఱుకనేను। స్పర్శేంద్రియంబుచేస్పర్శగుణంబుల నేర్పరించియెఱుంగు నెఱుకనేను । నేత్రేంద్రియంబులనిఖిలరూపంబుల నేర్పరించి యెఱుంగు నెఱుకనేను । రసనేంద్రియంబుచేరసములన్నింటిని నేర్పరించియెఱుంగు నెఱుకనేను।ఘ్రాణకరణంబుచేసర్వగంధములను। నేర్పరించియెఱింగెడి యెఱుకనేను। ఘనమనంబుచే నఖిలసంకల్పములను। నేర్పరించియెఱింగెడియెఱుకనేను॥గీ॥ పలుకులదాసా

దానం।బులగమనాగమనములనుమూత్రపురీషం। బులరాకటపోకడలనుదెలి యుదెలివినేనుసర్వదృక్కనగుటచేఁ॥సర్వోపాధిష్ఠడనై।సర్వవ్యాపారము లువెసంజేయుచుద।త్సర్వమునంటకవెలిగెడు। సర్వాత్ముడనేనసమ్మసజ్జనతిల కా॥ అపరిచిన్నావ్యయని।త్యపరంజ్యోతిర్మయుండనై శశిపావకభు।క్తపనాదు లవెలిగించుచు। నెపుడంతటనొక్కరీతినేనువెలుఁగుచుఁ॥క॥ జాపాధికనా మంబులు। రూపంబులులేవునాకురూఢిగసకల। వ్యాపారముగనుసర్వ।వ్యాప కచిన్మయుఁడనేనువాయుతనూజా॥ సీ॥ ఏనుశరీరంబుగానిం ద్రియంబులుగా నుబ్రాణమ్ములుగానుమనము। గానుజిత్తంబునుగానహంకారంబుగానుశూ న్యంబుగానుబుద్ధి।గానుదీర్ఘంబుగానుకుబ్జంబునుగానుస్థూలమునుసూక్ష్మము నుగాను। గానతికృష్ణరక్తశ్వేతపీతవర్ణములునుబంచభూతములుగాను। గాను గాననువాఁడనుగానువినుము। కానుగాననువానినిగాంచువాఁడ। గాంచువా నినిసతతంబుఁగాంచువాఁడ। నౌనుగాననువికృతులులేనివాఁడ॥చ॥ అచలచ రేంద్రదీపముఖటాది పదార్థములన్వెలుంగఁజే। యుచునువెలుంగురీతినిస ముజ్జ్వలమానసచక్షురాదిదృ। శ్యచయమునెల్లనాత్మవిషంయంబులయం చుఁజలించునట్లుచూ। చుచుమఱియునుసాక్షినగుచున్వెలసిలుదునిర్వికార తఁ॥మత్తకోకిల॥ భానుతేజమునాశ్రయించిస్వభావకర్మములందునీ। మానవు ల్విహరించుకైవడిమత్ప్రకాశమునంటిధీ।మానసేంద్రియముల్స్వకీయసమ స్తకార్యములందొగిఁ। మానకంజరియించునెందభిమానపూర్వకవృత్తు లఁ॥వ॥ అట్లుగావున॥ గీ॥ ఎఱుకమఱపులనెఱిఁగెడియెఱుకనేను। విధినిషేధ ములనుగాంచువిభుఁడనేను। తర్కవ్యములనెలఁదర్కించుతత్వనేను। నేను నేననివివరించునేతనేను॥క॥ నేననినినన్నుమూర్ఖుఁడు। మేననిపిఱించుఁగాన మేల్కనిసత్య।జ్ఞానానందమయునిఁగా। జ్ఞానముచేనెఱుఁగవలయుసద్గుణ శాలీ॥ క॥ నేననినఁదనువునకునభి। మానమునకునర్థమగుభ్రమాచమువలనం। గాననివిరెంటనర్థము। లౌనేననేనకేవలాత్ముడననఘా॥ క॥ నానానూనుని ననును।న్నేనేననినిన్నునన్నునేననననిన। న్నేనునుసేనన్నానా। నేనునునన్నె న్నినన్నునినునేననినా॥క॥ మేనుమనముమానముమును। నేననుమననమ్ముమా నినేమమ్మునన। న్నేనేననినమ్మినసీ। మానమనూనాను మానమైమెమనునె మ్మిఁ॥ క॥ ఘనమేపనిఁజేసిననది। మనమేచేసితిమటంచుమదిపొఁచు సనా। తనమైద్యోతనమైచే। తనమైతగుమనకుఁగల్పితంబిదియనఘా॥ ఉ॥ నమ్ముమనమ్ములోననుదినమ్మువెలుంగుచిదాత్మరూపవ।ర్ణమ్మునిజమ్మునే

సునిధనంబున్ను సుసంజననమ్ము రూపమ। స్పర్శమ్ము సుగంధ నానాశ్యకరణమ్ములు సర్వగు
ణాశ్రయమ్మాభిచూ। నమ్ములు మాకు లేవను ఘనమ్ము గునాపచనమ్ము నెమ్మదిన్॥ చ॥
అనుచిజనింపనింపగు మహావిషయేచ్ఛలు మానిమానిత। స్ఫురదభిమానమా
నసవచోఘనకాయనివాసవాసనం। బారయక మేను నేననెడిబుద్ధినిఁద్రోఁచు
టచేతఁజేతనే। తరమనుగానుగాన బరత। త్త్వమె విశ్వమభావభావనన్॥ చ॥
జగవుగ నెన్న నెన్నఁడోకయించుకలేక యయున్న యున్నతిం। బారలువికార
కారణమబోధముదీని తెలింగెలుఁగగా। నెఱిఁగి శమించి చింపి పరమేశ్వరభా
వముఁబొందిబొందినా। మఱచిన ధీరధీరుచిరమార్గుడు మోక్షముఁ జేరుఁజేరు
వన్॥ వ॥ అని యుపదేశించి వెండియు నాత్మస్వరూపం బతిస్పష్టంబుగా నెఱుం
గు కొఱకు నింక నొకపరమరహస్యంబుఁ జెప్పెద సావధానచిత్తుండవై యాక
ర్ణింపుమని యిట్లనియె॥ సీ॥ కలితశబ్దశ్రోత్రఘన మనోహంకృతుల్ల దృశ్యముల్వా
నికి దృక్కు నేను। స్పర్శత్వగింద్రియాంచన్మనోహంకృతుల్ల దృశ్యముల్వానికి దృ
క్కు నేను। సలలితరూపలోచన మనోహంకృతుల్ల దృశ్యముల్వానికి దృక్కు నేను।
గమనీయరసరసజ్ఞా మనోహంకృతుల్ల దృశ్యముల్వానికి దృక్కు నేను। అతిసుర
భినాసికామనోహంకృతులును। దృశ్యములు గాన వీనికి దృక్కు నేను। బహు
విధాంతర్బహిస్స్థప్రపంచమెల్ల। దృశ్యమట్లౌటఁ బరిపూర్ణదృక్కు నేను॥ వ॥ అది
యెట్లంటేని॥ సీ॥ శబ్దాదివిషయపంచకము దృశ్యంబగు శ్రవణాదికరణపంచక
మునకును। శ్రవణాదికరణ పంచకము దృశ్యంబగుఁ దత మనోబుద్ధ్యహంకృతు
లకరయ। దతమనోబుద్ధ్యహంకృతులు దృశ్యంబగుఁ బరిపూర్ణదృగ్జ్ఞేయబ్ర
హ్మమునకు। బరిపూర్ణదృగ్జ్ఞేయబ్రహ్మంబనగు నాకు దృశ్యత్వమెందుఁ గింతెం
పలేదు। గాననిరతిశయస్వప్రకాశనిర్వి। కారనిర్విషయావ్యయాకాశకల్పక
ల్పనాతీతసచ్చిత్సుఖస్వరూప। సురుచిరాఖండశుద్ధవస్తువును నేను॥ వ॥ అట్టిదృ
గ్వస్తువునైన నాకు దృశ్యత్వము గలుఁగదెట్లనిన నేను ముదృక్కును - సంవిత్తు
సుజిత్తును జ్ఞప్తియు జ్ఞానంబును బోధంబును చైతన్యంబును- ననునివిఘటకుం
భకలశశబ్దంబుల భంగిఁ బర్యాయనామంబులట్లగుట దృక్కునై నన్నవలో
కించునది దృగన్యంబని నదీప భాస్యంబులై జడంబులై నఘటాదులు భాసకంబు
యినదీపంబును బ్రకాశింపఁజేయ- నేరని పగిది నాచేతఁ బ్రకాశ్యంబులై యచే
తనంబులయిన యహంకారమనోనేత్రరూపాదికంబులు ప్రకాశకంబయిన మ
త్స్వరూపంబుం దెలియనోపవు దృగంతరంబని నన్నా దృగంతరంబు స్వల్పప్ర
భారూపంబయిన ప్రదీపం బనల్పతేజోవంతుండగు భానుమంతుని వెలుంగిం

పలేనిచందంబుననికృష్టంబై యెఱుంగసమర్థంబుగాదుసమానంబై తేజరిల్లం జేయుననినరత్నంబునకుస్వసదృశరత్నాంతరంబునుభాసిల్లం జేయక్షమంబులే నిపోలికమత్సమంబై విలసిల్లం జేయశక్తంబుగాసదియునుంగాక వేదాంతంబులయందుఁజై తన్యద్వయంబనుక్తంబదియెట్లుండ నిమ్ము సముత్కృష్టంబై కాంచుననిననదియుమఱి యొకదృగంతరంబునకుదృశ్యంబుగావలయునట్లయినదానిఁగనుంగొనుదృగంతరాంతరంబింక నొక్కటియనినని తైఱంగుననసంఖ్యాతదృగంతరాంగీకారంబుదోఁచునందువలన నవస్థాదోషంబు ప్రాప్తంబగునట్లుగాకకొన్నిదృగంతరంబుల నూహించియొక్కటినిలిపియిటమీఁదదీనికిద్రష్టలేడనిన నన్నింటికింగలుఁగనితని కెట్లులేకుండుఁగలఁడనిన దానికివ్యభిచారంబువచ్చునివ్విధంబుగాక మొదటిదృగంతరంబునిరతిశయంబనిననెయ్యదిసర్వకారణంబయినిష్కారణంబయి తన కంటెనితరంబయినసశ్వంబునుసాధనంబులేకతానవీక్షించునదియె నేనుగావునస్వయంప్రకాశపరిపూర్ణదృఙ్మయబ్రహ్మంబునగుదునని యుపదేశించి మఱియునిట్లనియె॥గీ॥తెలియఁబడుచున్నవిశ్వంబుదృశ్యమరసి। తెలివినై సర్వమునుగాంచుదృక్కునేను।మిగులనాకంటెనన్యమేమియునులేదు। సత్యమిదిసర్వవేదాంతసంగ్రహంబు॥క॥జీవత్రితయతనుత్రితయ। యావస్థాత్రితయములకునతిరిక్తుఁడఁద। ద్భావాభావగుఁడనగు। కేవలచిన్మయుఁడ నేనుగీశాధీశా॥ సీ॥ భూతపంచకమునుబుద్ధ్యహంకారంబులవ్యక్తమునునింద్రియములుపదియు। నొక్కటివిషయపంచకమును జేతనేచ్ఛాద్వేషసుఖదుఃఖసంఘధృతులు। క్షరము క్షేత్రంబనగను నొప్పునిదియపరాప్రకృతియనఁగబ్రకృతియనగ। నరులనీప్రకృతిలోఁగల నీవర్తించుచిదాభాసుఁడ క్షరుండగునతండు। పరఁగు క్షేత్రజ్ఞుఁడనబరాప్రకృతినాఁగ। బురుషుడనఁగనీరెంటికిఁబొందుగలుఁగ-నొనరఁగనుగొను నేఁబురుషోత్తముఁడనబరుఁడనఁగ వెల్గుచుండుదుఁబవనతనయ॥

— క్షరాక్షరవిచారము —

క॥ నేననుచునక్షరుండ- జ్ఞానముచేక్షరము నెఱుఁగుచందంబునవి- జ్ఞానముచేనప్పురుషుని- నేననివీక్షింతు వేఱునిజముగ లేమిః॥గీ॥పరుడనగుసాక్షునక్షరపురుషునకును- భేదమేమియులేదుక న్పట్టిచూడఁ- గలదె వేఱించు కైనలోకమునముఖ్య-బింబమునకునుదత్ప్రతిబింబమునకు॥ గీ॥ ఘటముపాలిసిన దద్ఘటాకాశమాక-సమునఁజెందినకరణి విజ్ఞానదృష్టిక్షరము నెడఁ బాసినిర్మలాక్షరుఁడునన్నుఁబొందిక్రమ్మఱంబొరయడుపూర్వసంజ్ఞ॥వ॥ఇట్లుపృథివ్యప్తే

జోవాయ్వాకాశంబులును - మనోబుద్ధ్యహంకారంబులునువీనికిఁగారణంబైనయవ్యక్తంబును- శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణవాక్పాణిపాదపాయూపస్థలను-దశేంద్రియంబులును శబ్దస్పర్శరూపరసగంధంబులను-బంచవిషయంబులునుఁగూడి- యిరువదినాలుగుతత్త్వంబులగుఁగొందఱు వాగాదికర్మేంద్రియపంచకంబును శ్రోత్రాదిజ్ఞానేంద్రియపంచకంబును-శబ్దాదివిషయపంచకంబును బ్రాణాదివాయుపంచకంబును- మానసాద్యంతఃకరణచతుష్టయంబునుఁగూడియిరువది నాలుగుతత్త్వంబులని చెప్పుదురీచతుర్వింశతితత్త్వంబులను-శరీరత్రయంబనియును- బంచకోశంబులనియును బండితులుగణింతురిదిమదీయాపరాప్రకృతియిది క్షేత్రంబును-క్షరంబును బ్రకృతియు- ననాత్మయు-దృశ్యంబునునసత్తునుజడంబును-దుఃఖాత్మకంబును సంసారంబుననసుప్పుఁదప్తాయఃపిండంబుతో గూడిప్రకాశించుకృశానునిచందంబునమిథ్యాతాదాత్మ్యధ్యానంబుచేతదీనితోనెనసి ప్రవర్తించుమదంశభూతుండైనజీవుండుపంచ వింశకుండితండస్మదీయ పరాప్రకృతి క్షేత్రజ్ఞుండును- నక్షరుండును-బురుషుండును-నాత్ముండును ద్రష్టయుసద్రూపకుండును- చేతనుండును - నానందమయుండును- సంసారియుననం దేజరిల్లుచుండు- నదియెట్లనినఁబూర్వోక్తతత్త్వంబులలోఁబ్రధానావయవంబును- సర్వకార్యకారణాశ్రయంబును-సకలవాసనామయంబును- ననాద్యనిర్వచనీయాజ్ఞానకల్పితంబు నైనబుద్ధ్యహంకారాత్మకాంతఃకరణవృత్తివిశేషంబునందుజలఘటంబునందాదిత్యప్రతిబింబంబును దర్పణంబునందుముఖాభాసంబునుం దోఁచినవిధంబునసచ్ఛాయప్రతిఫలించితదు పాధికుండై కరణభోజ్యజ్ఞానప్రమాణశబ్దవాచ్యంబైనస్థూలగోళకోపహితజ్ఞానకర్మేంద్రియప్రాణపంచకసమన్వితమనశ్చిత్తాత్మకాంతఃకరణవృత్తివిశేషసాధనంబు చేతఁగార్యభోగజ్ఞేయప్రమేయశబ్దవాచ్యంబులైనశబ్దాదివిషయంబుల ననుభవించుచుఁగర్తయు-భోక్తయుజ్ఞాతయుబ్రమాతయుశ్రోతయుస్రష్టయుద్రష్టయురసయితయుఘ్రాతయువక్తయుదాతయుగంతయువిసర్జయితయుఁ నానందయితయుబ్రాణియుమంతయు దేహియుజీవుండుననంబ్రసిద్ధుండై సమధికశరీర-జాగ్రదవస్థాభిమానియైవిశ్వుండనసూక్ష్మ దేహస్వప్నావస్థాభి-మానియైతైజసుండనఁగారణాంగసుషుప్త్యవస్థాభిమానియైప్రాజ్ఞుండనవిలసిల్లినిఖిల వాసనాసమేతుండై యయస్కాంతసాన్నిధ్యంబువలన యస్సుచలించెడుతెఱంగుననూర్ధ్వలోకంబునాశ్రయించి స్వస్వవ్యాపారంబులంబ్రవర్తించు జనంబుభంగి

సర్వాధిష్ఠానభూతుండును-ప్రధాన పురుషేశ్వరుండును- పరాత్పరపురుషోత్త
మాఖ్యుండును - దనకుముఖ్యబింబభూతుండును షడ్వింశకుండును- పరుండు
ను- పరమాత్ముండు నన్నైన నా సన్నిధానంబువలన నస్మదీయతేజంబు- సంక్ర
మించియున్నట్టి యంగక తన్ను నామరూపాత్మకునింగాఁ- దలంచి సంసృతిచ
క్రంబునం బరిభ్రమించుచుండు- నిట్లనాద్యనంతకాలంబు ప్రవర్తించుచుండి
యొట్టకేలకు ననేకజన్మార్జితపుణ్యపుంజపరిపాకవిశేషంబువలనను- మదనుగ్ర
హంబువలనను- బరిశుద్ధహృదయుండును- సాధనచతుష్టయసంపద్విశిష్టుం
డును నై సద్గురుచరణకమలంబు నొంది తత్ప్రసాదలబ్ధాత్మానాత్మవివేకజ్ఞాన
సహితుండై యక్షరుండు గాయాద్యహంకృత్యంతంబయి నక్షరంబంతయును
దానుగానని- నిరాకరించి కలశజలనాశానంతరంబునను సూర్యకంబుమా
త్రాంశుని జెందినట్లె పడిమును రవియోగంబగుచుండవదనాభాసంబు ప్రధా
నాసనంబునం గలసినరీతి మఠఘటకుడ్యకుసూల స్తంభపటాద్య ఖిలమూర్త
ద్రవ్యంబుల వేర్వేర విభజించి సనశేషవస్తునిషేధావధిభూతంబును నమూర్తం
బును నగు తదవచ్ఛిన్నాకాశంబు మహాకాశంబయిన పగిదిఁ దనుత్రయవిలక్ష
ణుండును - నవస్థాత్రయసాక్షియుఁ బంచకోశవ్యతిరిక్తుండును నై యఖం
డాద్వితీయ సచ్చిదానందస్వరూపపరిపూర్ణ పరబ్రహ్మతత్వమాత్రుండగున
ట్టిక్షరాక్షరాతీతపురుషోత్తమతత్వంబే నని చెప్పి మఱియు నిట్లనియె॥గీ॥ పంచ
విషయములను బంచేంద్రియములచేఁ। గాంచు తెలివి నేను కపివరేణ్య। పంచ
కోశములను బంచభూతంబుల। నెంచి చూచునట్టి యెఱుక నేను॥ లయవిభాతి॥
తెలిసెనిదినాకిపుడు తెలియదదిలెస్సఁగను దెలియవి వరింపుడును దెలిసెనన
టుంచుం। బలికితినిబలుకనిఁ దలికెదనటంచు మదిఁ దలపనుదలంచి తెలిసి తలఁచె
జనటంచుక్। వెలుపలను లోపలను దెలియఁబడు వృత్తులను దెలియుచు వెలుం
గుచును వెలుఁగులగుచుండం। గలయ వెలిఁగించు తొలి వెలుఁగు సుమి నేను
ననుఁ దెలియు మవివేకదశ గలమనము చేతక్ ॥మ॥ నతదేవా వెలిలోఁబదార్థ
ములనానాచిత్ర బ్రహ్మాండోదర। స్థితదీపంబె వెలిఁగించు చందమున హృద్ధీప్రాణ
దేహేంద్రియం। న్వితదేహస్థుఁడనై ననేసనిశమున్ని ష్టాతుకాజ్ఞానక। ల్పిత
బాహ్యాంతరనామరూపతతులక్ లీలన్ వెలింగింపుదుక్॥ఉ॥ తమ్ము నెఱుంగలే
వ్రతపాతమ్ముగ దేహము ప్రాణసత్త్వమ్ము చి। త్తమ్ము దశేంద్రియవ్యక్తిబిసమ్ముగ
సన్మయముగాన లేమిని। త్వమ్ము గునోకతిం ద్రసతతమ్ము నువానిఁ దమియు కార్యహా
... నేను గాంతును ... తమ్ముగ ... తమ్ముగాఁ దగక్॥ శా॥ ... విష

యాత్మకంబులగు జ్ఞాతృజ్ఞానవిజ్ఞేయములు । సూచించుచుండఁగఁ బ్రాజ్ఞాదయ
ములఁ సుషుప్తిప్రబోధంబులే । స్వాప్నంబులవానిఁ జేయునిజమాయఁ సాక్షివై
చూచుచుఁ । రోచిష్ణుత్వము చేవసింతు సదా ప్రపంచాతిరిక్తంబుగాఁ ॥ క॥ మ
త్సాన్నిధ్యమువననౌత్సాహంకారపవనచిత్తేంద్రియములు । వత్సా చలించు
సుస్థిరం । గత్పదయుస్సాంతసూచికలచందమునఁ ॥ ....

క॥ తప్తాయఃపిండాంత । ర్వ్యాప్తానలమండలంబువడువునమాయా । గుప్త
బ్రహ్మాండసము । ద్దీప్తచిదాత్మకుఁడ నేనుధీరవరేణ్యా ॥ సీ॥ ధరణీజలానలమరుదం
బరాంతరావిష్టాఖిలాధారదృష్టి నేను ఆదిత్యచంద్రగ్రహర్క్షతారాతటిత్సం
వ్యాప్తదివ్యతేజంబు నేను । అమరమానవతిర్యగాదిచేతనదీప్రకాశమానజ్ఞాన
ఘనుఁడ నేను । బ్రహ్మాదిదేవతాప్రార్థనీయానంతకల్యాణగుణకవిగ్రహుఁడ నే
ను । కార్యరూపంబులయినజగంబులకును । స్ఫురదుపాదానకారణంబును నిమి
త్త । కారణమునైననిర్మలాకారసత్య । పరమమాయాసమన్వితేశ్వరుఁడ నేను ॥
గీ॥ వేదశాస్త్రాగమములచే వేదితవ్యమైనవస్తువు నేను మహాత్ములకును । జప
తపోదానయజ్ఞసంచయముచేత । వరసమారాధనీయదైవమును నేను ॥ గీ॥ అ
నఘ సాకారుఁడనుఁ గాను వినుసమష్టి । ఘనతనుద్వయతాదాత్మ్యమునకుఁ బోర
మి । సరి నిరాకారుఁడను గాను సాక్షినగుచుఁ । గారణశరీరమే నసుకలక లేమి ॥ గీ॥
అఖిలభూతములందు నేనఖిలభూత । ములును నాయందుఁ గలుగంగఁ బొరయ
నెందుఁ । గాననవియు నన్నుఁ దెప్పవాన రేంద్ర । సమత నుప్పారు గగనంబుచంద
మునను ॥ క॥ మృగతృష్ణికల నెఱింగినఁ । దగజలముల భావమగువిధముగ దెలివి
చేఁ నగుణుఁడ నన్నుఁ దెలిసిన । జగములనాయందు లేవు సత్యంబనఘా ॥ చ॥ అ
నృతమచేతనంబను ఖమైనజగంబు ఋతంబుచేతనం । బును సుఖమైవిమూఢు
లకు భోగముగాఁగనుపట్టు లెల్లున । న్నైనయుటచేతఁ జుమ్మి దకపీంద్ర ఘృతా
న్వితదుగ్ధపూరముల్ । ఘనమధురంబులై వెలయు కైవడి భక్తజనానురంజనా ॥
క॥ జ్ఞానులకఖండసత్య । జ్ఞానానందస్వరూపసాక్షినగుచు । విజ్ఞానము చేఁ దెలి
యంబడి । నేనై సాక్షాత్కరింతు నిక్కంబనఘా ॥ గీ॥ అట్లుగావున ననఘ మహాత్ము
లెల్ల సచ్చిదానందమయునిఁగా సర్వకర్త । కరణకార్యములకు సాక్షిగాఁగన
న్నుఁ । దెలిసి యనవరతంబు చింతింపవలయు ॥ క॥ అనవిని హనుమంతుఁడు రా
మునిదివ్యపదారవిందములకుఁ ఘనవం । దనమాచరించి పలికె న్వినయము భక్తి
యును దృఢవివేకము మెఱయఁ ॥ ఉ॥ ఏనియమంబులుంగలిగి యేసమయంబు
న నెవ్విధంబునన్ । మానవుఁ డూనిధ్యాయదియు మాని యొ మంత్రము తంత్ర

వైద్రియో! నీనయరూపమారయఁగ నిర్గుణమో సగుణంబొ నెమ్మదిన్। ధ్యాన
ము సేయఁగావలయు నన్నియుఁ బ్రేమ నెఱుంగఁ జెప్పవే॥ క॥ అనినఁ జిఱునవ్వు
నవ్వుచు। మనమున దేహాత్మబుద్ధి మల్లడిగొన। నిట్లని యెడు నా హనుమంతునిఁ
గనుఁగొని। రాముండు పలికెఁ గౌతుకమలరన్॥ ఉ॥ వానరనాథ దేహమును వా
యువు లింద్రియపఙ్క్తి చిత్తము న్మానసబుద్ధులే ననుచు మానము పూని నమా
నవాలికిన్। మానము దేశకాలనియమంబులు మంత్రము తంత్రము న్విధుల్। వా
నినిజూచు సాక్షి నను వానికి గల్గునె తద్వికారముల్॥ శా॥ ఆత్మానాత్మలు రెం
డు వస్తువులు లక్ష్యంబుల్ గదా యందనా। త్మాత్మభ్రాంతి యనాదినుండి సహ
జంబై యుండఁగా నిప్పుడీ। వాత్మజ్ఞప్తి వటంచు జెప్పితిఁ కనన్యం బేమియున్ లేదు
శు। ద్ధాత్మప్రత్యగభిన్నపూర్ణపరమాత్మా రాము నిందక్కఁగన్॥ క॥ అసమాన సమ
గ్రసతురీ। యసమాధిని బొందు మింద్రియమనోబుద్ధి। శ్వాసగ్రసనాభ్యసన। వ్య
సనము డిగి సమరసాత్ముఁడవగుచున్॥ క॥ మాయామయ జాయాసుత। కా
యేంద్రియమానసాదికపరిత్యాగో। పాయజ్ఞేయామేయ। ధ్యేయాత్ముఁడవవు
గురువిధేయాత్మవరా॥ సీ॥ ఏ దేశమున నైన నే కాలమున నైన నేమి సేయుచు
నైన నెట్టులైన। నఖిలవికారంబులావిద్యకంబులు నేనవికారుండ నిష్ప్రపంచ
నిర్వికల్పాఖండ నిశ్చల నిర్మలావ్యయ సచ్చిదానందమయ నిరీహ। పరిపూర్ణ ని
ర్గుణప్రత్యగాత్మాభిన్న పరమాత్ముఁడనటంచుఁ బరమనిష్ఠ। సంతతంబును దను
గాంచు సజ్జనునకు। మంత్రతంత్రంబులేల కర్మంబులేల। జపతపోవ్రతదానయజ్ఞం
బులేల- నామవర్ణాశ్రమాభిమానంబులేల॥ గీ॥ వాయుసుత సర్వవాసనావాసిత
ంబు- సూక్ష్మదేహంబు జడమగును ముద్దాని- నంటక వెలుంగుచుండు చిదాత్మ
డచిత్తాత్ముఁడగువాఁ డవికృతు లెట్లంటు ననఘ॥ ఘటగత నానావికారముల్ తత్ప్ర
కాశకసూర్యు నంటని చందమునను దేహేంద్రియప్రాణధీమనోహంకారతద్ధ
ర్మతతులు తద్భాసకుండు- సాక్షియై యొప్పారు సచ్చిదానందమయాత్ముఁడగు
చు। వెలుఁగు పండితున కెవ్విధమున గల్గు వర్ణాశ్రమాచారాదు లరసిచూడఁ- గ
ర్తగాఁడు గానఁ గరణకార్యములును- భోక్తగాఁడు గాన భోజ్యభోగ - ములు
ను లేవు సర్వమును గల్గదతనికి। సర్వరూపుఁడగుటె సాధువర్య॥ క॥ జ్ఞానియనఁగ వే
ఱొక్కఁడె- నేను సుమీ తెలియ నాతనికి నాకును- జ్ఞానము చేఁ బరికించినఁ- గా
నఁబడదు భేదమెందుఁ గవినుతచరితా॥ క॥ జ్ఞానికి నేనుం బరోక్షుఁడఁ- గాను బరో
క్షుండు నాకుఁ గాఁడతఁడిది సుజ్ఞానం బజ్ఞానులకిది- గానబడదు తాను నన్నుఁ గా
నమి ననఘా॥ క॥ త్రిగుణాత్మకయగు ప్రకృతిఁ- దగిలినచో సగుణుఁ డంద్రు దాని

విడుచుచో-నగుణుఁడనియంద్రుమన్నతి-సుగుణులునీరెండుగానుమ్మ విలేమిఁ॥ వ॥ అట్లుగావున। లయుగ్రాహి॥భృంగములయందును-బతంగములయందునువిహంగములయందును-గురంగములయందుఁ-సింగములయందును-మతంగములయందును- దురంగములయందును-భుజంగములయందే-కాంగులగుదేవమునిపుంగవనరాదిఘనజంగమములందును-నజంగమములందు-స్సంగమునుభంగమునుగలుఁగకొకభంగిని వెలుంగునను నేననికమంగొనుమువత్సా॥గీ॥తనువుతానను దృష్టి యెధనువుకర్త। కళశమగుణత్రయమ్ముతో నెనసియున్న-యమ్మనమెయమ్ము దాని కాయమ్ము లైతోఁచునతివిషయమ్ములనఘ॥క॥మానసమఖిలంబునకుఁబ్రధానంబు ప్రధానవే ప్రధానము మదికిఁ-దానివిడిచిననుగనుమది-తానవముంబొంది-యంతఁదానవసిచెడుఁ॥ గీ॥ ప్రకృతివికృతివాని ప్రకృతియెఱింగియో-సుకృతిసన్నుఁగనుమ ప్రకృతమునను-నాత్మనెఱుఁగునవ్వాడా ప్రకృతియే యపకృతి యొనర్చుచుండు నెప్పుడుగడఁగి॥ క॥ ఖంబునుమీఁదవిషయను-ఖంబునుమీఁ త్రిజగదభిముఖంబును మీఁదుః-ఖంబునుమీఁయదితద్వ్యము-ఖంబునుమీనిరతిశయసుఖంబుకిపిం ద్రా॥ క॥వినువినువీధితెలంగున-ఘనఘనమై విభువుసర్వగతమై తగునేఁ। దనుఁదనుఁదనుతనుపుగఁగని-మనుమనుజుని బ్రతుకుబ్రతుకుమారుతతనయా॥ క॥ సారాసారవిచారవి-శారదుఁడగుసుకృతివికృతిజనికృతితతికిఁ-శారదసీరదవారవిదూరవియత్తలముభంగిఁదొలఁగి వెలుంగుఁ॥క॥పరమై సుర చిరమై సుఖ-కరమైతగుమానసాదికరణావళి-సత్పరమా పరమాదరమా-స్థిరమై దాకరపదాత్మదీరతిగలుఁగఁ॥క॥తరమాపరమానందె-తరమాజగమనుచుఁజూడధరమాఘనకా-చరమార్థము దెలియుటదు - ష్కరమాగురుకరుణపడయుసర్వజ్ఞునకుఁ॥ వ॥ అనియివ్విధంబుననుపదేశించి హనుమంతునితో శ్రీరామచంద్రుండు॥మఱియునుః సీ॥ అస్తోకసద్గుహాప్తి చేసతతవిధ్వస్తకాముండు నిరస్తమోహుఁ। దస్తంగతాశుండపాస్తలోభుండు సన్యస్తరోషుండుః ప్రశస్తమదుఁడు। గ్రస్తనిస్తత్యేంద్రియస్తోముఁడ శ్రాంతవిస్తారితవిధిప్రశస్తుడగుచు। స్వస్తిసమస్తకన్యస్తనిజాచార్యహస్తాబ్జవిదితచిద్వస్తుతత్వ। దమితశమదమముఖగుణసమురయయుత। సుముఖసమరసవిమలహృత్కమలుఁడఖిల। విషమవిషసమకలుషవిషయవిముఖుఁ। డైనమేధావితత్త్వబోధారుఁడనఘ॥ ఉ॥ మాయనుమిథ్యగాఁదెలియుమాయనుఁదత్కృతమొల్లఁగల్లను। మ్మాయను మేను నేననకు మాయకు సాక్షివినీవుచూచుకొ। మ్మాయనుఁజూడఁగాని

తరమాయనునేననినిశ్చయించుకొమ్మాయనుంగాకపోనికతమాయనుమా
నముఖానుమాయనుక॥ అని వెండియునిట్లనియెనిదియారూఢునిప్రకారబిం
కనారురుక్షునిమార్గంబు వివరించెద॥ మేధావిమొదలదాసాధూకర్తౌస్వాది
సాధనాసాదితబోధుడైన దాదీంద్రియములనిరోధించిమనములోసోధించి
కామసుక్రోధముఖవిరోధియూధంబులవేధించిబాధించిబాధయోగ్యాఖిలో
పాధులనునిషేధించిసర్వనిషేధావధిభూతసాధిభూతాధిదైవాధియజ్ఞబోధ
మయరుపాధి కాగాధలసదబాధకానందవిమలపాథోధియగుచువ్యాధులమ
హోధులజయించునఘనసమాధిసుఖలోలుడగువాడెసాధకుండు॥ శ్రీమత్స
దాచార్యశాసనాభిజ్ఞుడబ్జాసనాసీనుడబ్జాసనాది। వాసనారాయణోపాస
నామ్నాయాంతవాసనావాసలోకాసహ్యాదయుండైసనాతననిరాభాసనా
నార్థావభాసకానందసత్యాసమాన। ధీసాక్షిపరచిదాభాసైక్యసంతతాభ్యా
సవినిర్జితాయాసుడగుచు। గానుబీసంబుపైనుపలిసుతార్థ। దాసదాసీజన
ములపైనాసజేసి। మోసపోవకదోసముల్మోపికొనక। వానుదెవాత్ముడై చి
ద్విలాసుడగుచు॥ సీ॥ శిష్టవరేణ్యనిర్దిష్టోపదిష్టార్థదిష్టవిశిష్టసంతుష్టుడగుచు
గష్టమైమూఢసంజుష్టమైత్రిగుణసంశ్లిష్టమైపరమనికృష్టమగుచు। దుష్టమైపర
గునీవ్యష్టిసమష్టిరూపాష్టప్రకృతిమయదృష్టజగము। భ్రష్టబుగాగడునష్టంబు
గానాత్మదృష్టిచేగనియవశిష్టుడగుచు। విష్టపస్రష్టమైతదస్పృష్టుడగుచు
ద్రష్టయైనిత్యనిర్మలోత్కృష్టుడైవి। చేష్టడగుతన్నుగాంచివిస్పష్టముగను
భీష్టఫలసిద్ధిబొందుసంతుష్టుడగుచు॥ సీ॥ నాంతుడైసకలవేదాంతతాత్పర్య
పర్యాలోచనైకాశయంబుచేత। జేతనాచేతనవ్రాతసంయుతపంచభూతా
త్మకద్వైతజాతమెల్ల। మెలనడనయందమిథ్యగాభావించినిరుపమానందాం
బునిధిమునింగి। నింగిభంగినెసంగినిరవయవాత్ముడై కారణాకార్యవిహార
రహిత। హితనిరీహనిరామయనిర్వికల్పకల్పనాతీతసచ్చిత్సుఖస్వభావ। భా
వనాభావశూన్యచిర్వస్తమగుచు। సంతసించుచునుండుసజ్జనవరుండు॥
సీ॥ డెందంబునింద్రియబృందంబునొకటనిష్పందంబుగావించిక్రిందుపఱిచి
యందంబుగమనోరవిందంబునకుమూలకందంబునౌచిదానందజలధి। యం
దంబులిందువమందంబుగానొందుచందంబునంబొందిమందుకెల్ల। నందించి
ననునభినందించిననుమేలుజెందించిననుగీడుజెందునప్పు। డెందుడుగులక
విందుగానొందుకొనుచునందియుంబులసందడిడిడంజేసి। కందులేనిమనీష

సనాతనానాదియగునీయుండవై నవాయుందుఁగలయు॥ క॥ కావుననీవునుపాన
భావనచేనింద్రియములఘంటించిసునీపావిలమడంచియనిశముభావింపుము
నన్ను విజనపదమునపరంగుచుఁ॥గీ॥ఆంజనేయసచ్చిదానందమయునిగా। నన్ను
గాంచుచుండి నానిష్ఠ నుండి। సకలమనముచేలనవధరింపుమునీదు। సకల సంశ
యములుసమసిపోవు॥ పంచచామరము॥ అనాదికాలమాదిగాననంతదేహవ
ర్గగ్రహణమునపాపసౌఖ్యదుఃఖధర్మపాపకోటులుఁ॥వినాశమొందుచుండ
నానివీసిఁజూచుచుండునే। సనాదినౌటసత్స్వరూపుఁడంద్రునన్నుమారుతి॥
నగంబులుంతురంగపన్నగంబులుఁవనంబులుఁ।మృగంబులున్నగంబులుఁ
మహీధరాదికంబులుఁ। జగంబులుఁలయంబునొందిసాక్షినై సమస్తముం।
దగంగఁజూచుచుండుదుఁసదాసదాత్మకుండనఁ॥ సీ॥ దేహేంద్రియప్రాణధీ
మనోహంకారచిత్తమ్ములమతమచేష్టలుడిగి। యలఘుసుషుప్తియందజ్ఞాన
మునలయమొందినవేళ నేనుంటఁజేసి। యేమియులేదనియెఱుఁగుదువాని
యభావమంతయునుస్వభావముగను। గావునవినుతదభావానుభవముసంస్మ
రియింతుమేల్కొన్నసమయమునను। వరుసలోనిట్లుజాగరస్వప్నసుప్తు। ల
నుదినంబేగుదెంచుచునరుగుచుండ। నేకరూపుఁడనై వానినెపుడుగనుచు।
నునికివలననుసద్రూపుఁడనుగపీంద్ర॥ గీ॥ జాగరంబునందుస్వప్నసుషుప్తులు
స్వప్నమునసుషుప్తిజాగరములు। సమసుషుప్తియందుస్వప్నజాగరములు। గ
లుగ నేనువీనిఁగాంతునెపుడు॥సీ॥భువినవస్థాత్రయంబున నేకరూపతనొకదివ
సంబునందున్నయట్లు।వినుమతీతాగామిదినవారపక్షమాసాబ్దయుగకల్పాం
తములను। నొక్కచందంబుననుండుదుఁగావునసద్రూపుఁడను వినిశ్చయ
మునుమ్ము।యదిగాకబాధయోగ్యములైనదేహేంద్రియప్రాణధీమనోహం
కృతులును। నేనుగాననిభావింపనిఖిలదృశ్య। చయనివేధావధీభూతసర్వ
బాధ। వర్జితాశేషసాక్షినై వలయుచునికి। వలనసత్యస్వరూపుఁడనలఘుచ
రిత॥వ॥ మఱియులఘ్వక్షరోచ్చారణమాత్రకాలంబుని మేషంబట్టినిమేషంబు
లుపదునెనిమిదియైన కాష్ఠయువియుముప్పదియైనకళయువియన్నియయిన
క్షణంబవిపండ్రెండుముహూర్తంబమ్ముహూర్తంబులుముప్పదియైన నహో
రాత్రంబుగడచునయ్యహో రాత్రంబునశరీరేంద్రియప్రాణాంతఃకరణం
బులుస్వస్వవ్యాపారంబులు చాలించితమఃగారణంబయినసుషుప్తిరూపావి
ద్యాంధకారంబునందులయంబునొందునప్పుడుజాగ్రత్స్వప్నాత్మకంబగున
ఖిలప్రపంచంబువాసనారూపమాత్రంబయి పల్లవపత్రపుష్పశలాటుఫలమూ

లశాఖోపశాఖాత్మకంబయినవటవృక్షంబువటబీజంబునందును నానావిధవ
ర్ణయుక్తంబయినమయూరంబు తదీయాండాం తజ్జలంబునందునున్న
చందంబుననుండు నిదినిత్యప్రళయంబని చెప్ప నయ్యహోరాత్రపంచద
శకంబుపక్షంబయ్యె శుక్లకృష్ణాఖ్యపక్షద్వయంబుమాసంబిది పితృదేవతలకొ
క్కదినంబగునమ్మాసద్వయంబుఋతువు ఋతుత్రయంబయనంబుదక్షిణో
త్తరసంజ్ఞికాయనద్వయంబుహాయనంబది దేవతలకొక్కదినంబగుఁదద్దివస
వాసరపక్ష మాసక్రమంబుచేత ద్వాదశసహస్రవత్సరంబులైనఁ గృతత్రేతా
ద్వాపరకలియుగంబులునాలుగుంజను నయ్యుగచతుష్టయంబును మహాయు
గంబని చెప్పుదురవి డెబ్బదియొకటియయినమన్వంతరంబు చెల్లునమ్మన్వం
తరంబులుపదునాల్గుచనిననదినలువకునొక్కపగలగునదిచతుర్యుగసహస్ర
పరిమితంబాపగటిలోఁ జతుర్దశమనుప్రళయంబులును ననేకయుగాంతప్రళ
యంబులునుబ్రవర్తించు నవియునైమిత్తికప్రళయంబుల వాంతరప్రళయం
బులనంబ్రసిద్ధంబులగునందుచేత శతాబ్దంబులుచనినచతుర్ముఖుండునాకంబు
జెందునయ్యెడమృత్యువుసమస్తజీవులనొక్కపెట్టంబరిమార్చురుద్రుండుచి
చ్చుకన్నుదెఱచిచూచునాదిత్యుండుపండ్రెండుమూర్తులుగైకొనిప్రకాశిం
చునవ్వేళప్రజ్వలజ్జ్వాలాభీలంబగు మహానలంబుజనియించి విశ్వంబుసంత
ముభస్మీభూతంబుగాఁజేయుసప్తమారుతంబులు నొక్కపెట్టవిసరునవమే
ఘంబులుప్పతిల్లియమోఘంబులైనూఱుదివ్యవర్షంబులు మహావర్షంబుగురి
యునందువలన సమస్తసముద్రంబులుంగలసియేకార్ణవంబయి మహామహీ
మండలంబునాక్రమించు నంతటధరణీచక్రంబుమహాసలిలమధ్యంబున బుద్బు
దకంబులస్వల్పలోష్టపిండంబువిధంబున విరిసిచెడుఁదప్తాయఃపిండంబాకలో
యకణంబునుం బీల్చినట్లై వడిబడబాగ్నివిజృంభించి యమ్మహాంభోరాశిని
పానంబుసేయుదీపంబును గాలియార్చినభంగినమ్మహాతేజో మండలంబును
మహావాయువుదెగటార్చునమ్మహాజంఝూసమీరంబు నిరాధేయంబగుటం
జేసియంతరిక్షంబునంగలయందిరిగి యందునుష్టియందుఁబ్రాణంబులపో
లిక్రుగ్గుశబ్దరూపంబయిననింగినిశ్రోత్రరూపంబయిన సంకల్పంబుమ్రింగిన
తెఱంగున నయ్యాకాశంబునుమహామనంబుగ్రసించుఁ బంచతన్మాత్రసహి
తంబయినయమ్మహామానసంబును నిద్రాసమయంబుగ బళించుచాడ్పునన
హంకారంబుకబళించునయ్యహంకృతినిమహాబుద్ధిమెసంగునమ్మహాబుద్ధియు
మహత్తత్త్వంబని చెప్ప నొప్పునమ్మహాతత్త్వంబునునవ్యక్తంబుతానయుండువిలీ

నంబుగాభావించియుండుచు కొనునదిమాయావిద్యావ్యక్తతమస్సుషుప్తిప్రకృ
త్యానందాదిశబ్దవాచ్యంబయినప్రధానంబదియె బ్రహ్మప్రళయంబగునయ్యవి
నాద్యనిర్వచనీయాజ్ఞానంబునద్దురూక్తజీవేశ్వరైక్యజ్ఞానానుభవసమయం
బుననభావంబగునదియై మహాప్రళయంబగు నిట్టినిత్యనైమిత్తికంబైనందినక
ల్పాంతమహాప్రళయంబులయందే సొకటిచేతబాధింపఁబడకసాక్షినైవా
టినన్నింటినిం జూచుచు భూతభవిష్యద్వర్తమానకాలంబుల యందేకరూ
పంబుగానుండుటం జేసిసద్రూపకుండనగుదునని యుపదేశించి వెండియుని
ట్లనియె॥ సీ॥ఇదిఘటంబిదిఁపటంబిదిగృహంబిది కుడ్యమిదియరణ్యమ్మశైలమి
దియటంచు। నిదిభూమియిదిజలంబితఁడువైశ్వానరుండిదిగాలియాకసంబి
దియటంచు। నితఁడు దివాకరుండితడునిశాకరుండిని తారలుగ్రహంబులివి
యటంచు। నివియచేతనములౌనివిచేతనములంచుదితఁడాతఁడతడితఁడేన
టంచు। నరయనాకంటెభిన్నంబులై జడంబులైనబాహ్యపదార్థసంహతుల
నెల్ల। సాధనములేకయెఱిఁగెడిసాక్షినగుట। నేనుచిద్రూపకుడనుమ్మువాన
రేంద్ర॥ సీ॥ఇదిశరీరంబిదియింద్రియదశకంబులివిపంచ విషయంబులిదియ
ప్రాణ। మిదిమనంబిదిచిత్తమిదియహంకారంబునిదిబుద్ధియిదివిద్యయిదియవి
ద్య। యిది కామమిదిక్రోధమిది లోభమిది మోహమిది మహామత్సరమిడిమదం
బు। నిదిజాగ్రత్స్వప్నమిదిసుషుప్తితురీయమిదియిది యనుచువారెదురధోం
చు।నాంతరపదార్థములనెల్లననవరతము। సాధనంబేమియునులేకసాక్షినగు
చు। నేనెఱుంగుదుఁగావుననిత్యవిమల। చిత్స్వరూపుఁడనగుదుర్జితవిచా
ర॥ శా॥ వరుసంబ్రాప్తములైనదుఃఖములఁబోవంజూచుచుం భూరిసు। స్థిర
సౌఖ్యోన్నతిఁజెందియుండుటకునేఁజింతింపుదుంగాననేఁ। బరమప్రేమరసా
స్పదుండనగుదుం భావింపనట్లౌటచేఁ। బరమానందమయాత్ముఁడంజుమిజగ
త్ప్రాణాత్మజానిత్యముం॥గీ॥వివిధదుఃఖాత్మకమ్ములైనవిషయతతులు। తొ
డరియత్యంతసుఖములైతోఁచునెల్ల। నతులితానందమయుడనైనట్టినాకు।
సలలితాభాసమాత్రంబువలనజూవె॥గీ॥ దుఃఖమాగంతుకంబయితోఁచుచుం
డు। సుఖముస్వాభావికమునాకుసూరివర్య। యట్లుగావుననిరతిశయప్రమే
య।నిరుపమానందమయుఁడను నేనుపుత్ర॥వ॥ఇట్లుకాలత్రయాబాధ్యత్వంబు
వలనను స్వారోపితాశేషపదార్థ భాసకత్వంబువలనను బరమప్రేమరసాస్ప
దత్వంబువలనను సచ్చిదానందస్వరూపకుండనయిన నేనుమణికనక రజతతా
మ్రలోహకాంస్యమృణ్మయఘటంబులలోపల వెలుపలనంటక సాకాశంబును

వ్యాపించినచందంబునవియత్పవనతేజోజలభూదేవమానవతిర్యక్స్థావరాది చరాచరంబులయందుబాహ్యాభ్యంతరంబులనసంగుండనయినిండియుండు టం జేసినాకు దేశకృతపరిచ్ఛేదంబులేదునన్నాద్యనిర్వచనీయమాయాకల్పిత భూతవర్తమానభవిష్యత్సమయంబులయందేకరూపత్వంబు చేతసాక్షిన యియుండియువానినెల్లనెల్లప్పుడు దృశ్యంబుగానెఱుంగుటవలనఁగాలకృ తపరిచ్ఛేదంబుగలుగదుమఱియునువృక్షంబునకుపత్రాంతరంబునజాతీయం బయిశిలాదికంబువిజాతీయంబై పత్రపుష్పఫలాదికంబులుస్వగతంబులై యొ ప్పినట్లై వడినీయనాత్మప్రపంచంబునద్రూపంబగుటవలననిరవయంబునువ్యా పకంబునసంగంబునునైన గగనంబునకునభావరూపంబ స్వభావంబగుటవల ననుశశవిషాణంబెద్దియుంగానిపగిదినజాతీయవిజాతీయ స్వగతంబులునా నేరవట్లగుటవస్తుకృతపరిచ్ఛేదంబుశూన్యంబగునిట్లత్రివిధపరిచ్ఛే దరహితత్వంబువలననద్వితీయపరిపూర్ణప్రత్యగభిన్నపరబ్రహ్మనై తనన్యంబు నగుదునని వెండియునిట్లనియె॥ గీ॥ఏనఖండసచ్చిదానందమయుఁడనై । యి ట్లువెలుఁగుచునికినెఱిగినన్ను । నేనటంచుఁదెలియు నిపుణులుమత్స్వరూ। పాత్ములగుచుముక్తులగుదురనఘ ॥ సీ॥ అనియిట్లుబోధించియానందమూర్తి యైశ్రీరాఘవుఁడునిజశ్రీపదార । విందంబులకుభక్తివందనంబులుసేయుహ నుమంతుగనుగొనియప్పుడతని । శిరమునుపూర్వాద్రిశిఖరంబుపై స్వకరా ర్కమండలముడాయంగఁజేర్చి । తనరునీహస్తమస్తకయోగమిప్పుడే తెలివి యెఱుంగునాతెలివినీవు। తెలివినీవనిదెలుపఁగాఁదెలియునెద్ది। యదియెనీవ నివెలుగుచేననిలసుతుని। ధీగతానాద్యవిద్యాంధతిమిరమెల్లఁ। బాపికేవలత త్త్వరూపంబుఁజూపె॥ వ॥ఆసమయంబున॥ చ॥అటఁబొడగాంచెమారుతిహ్లా దంబురుహాంతరబింబితస్ఫుర। చ్ఛటులపునఃపునశ్చ్యుపసద్విషయస్పృశదిం ద్రియాన్వితో। త్కటపటుధీప్రవృత్తినిపాతజ్ఞకళాగ్రనివేశమున్వెశం। కట నిజభాప్రకాశితజగద్వ్రజకోశముస్వప్రకాశముఁ॥గీ॥అట్టినన్నెంచియా నందఘూర్తియై। చిత్రరూపమట్లుచేష్టలుడిగి। తనువుమరచికొంతదడవుపూర సుండెనా। యాంజనేయుఁడాహిమాద్రితనయ॥ గీ॥ లిప్తమాత్రంబవిద్యావి లిప్తమాత్ర । మైనఘనునెన్నలేరుబ్రహ్మాదులనఁగ। క్షణముసర్వజగద్విలక్ష ణముఁబొందు। వానినుతియింపఁదరమె యెవ్వరికినైన॥గీ॥అట్టివిజ్ఞానయోగస మాధిఁగొంది। యనుపమానందమూర్తియైయాంజనేయుఁ। డెట్టకేలకుమే ల్కనియెదురసున్న । రామచంద్రునిజూచిసంభ్రమముతోడ॥ క॥ మూఢత్వ


ముఁడిగియోగా। రూపంగ్రాహ్యభక్తిబోడబల్రామోక్తిసనప్రా। ప్పొంథమతిఁ
జూచిరాముఁడు। గాఢాలింగనముచే సగౌరవనాటక॥ వ॥ ఇట్లుగౌరవంబుజేసి
ననయ్యాంజనేయుండుపరమేశ్వరునకనేకదండప్రణామనమస్కారస్తోత్రంబు
లుగావించెననినపనిపార్వతీదేవి మహేశ్వరుని శ్రీరామస్వామియేమియుపదే
శించెననిశ్రీమహాదేవునడుగుటయును॥ చ॥ దూర సిద్ధతవికారసురాం
బుజసూరసూరిహృ। జ్జలజవిహారచాతురసుసాగరపర్వశరరభూరిని। ర్మల
గుణపారవారిధి సమానగభీరసుమేరుధీరస। న్నలినభవాభవార్చితమనఃకలి
తాత్మవిచారకారణా॥ క॥ సర్వేశ్వరసర్వోత్తమ। సర్వవ్యాపారసాక్షిసర్వాధా
రా। సర్వజ్ఞ సర్వతోముఖ సర్వాధిష్ఠానభూతసర్వాకారా॥ మాలిని॥ ప్రణమిత
మునిజాలా భాసురానంతలీలా। ప్రణతనిఖిలదేవ శ్రేష్ఠదివ్యప్రభావా। ప్రణ
వజపనిధానా బ్రహ్మవిద్యానిధానా। గుణనిధజగదీశా కోటిసూర్యప్రకాశా॥

గద్య॥ ఇతిశ్రీమన్నారాయణమహాదేవగురు కరుణాకటాక్షవీక్షణవి
మలీకృతనిజహృదయకమలకర్ణికాంతస్సందర్శితాఖండసచ్చిదానందరసైక
స్ఫూర్తిషట్చక్రసీతా రామము పరశురామపంతులలింగమూర్తిగురు
మూర్తిప్రణీతంబైన శ్రీసీతారామాంజనేయసంవాదంబను యోగశాస్త్రం
బునందుసాంఖ్యయోగానుభవ విచారంబనునదిద్వితీయాశ్వాసము॥





సీతారామాంజనేయసంవాదము.



తృతీయాశ్వాసము.

క॥ శ్రీయోగీశ్వరదత్తా। త్రేయపదాంబుజవిధేయధీరనికాయ। ధ్యేయా
ఘనసచ్చిత్సుఖ। కాయమహాదేవదేశికప్రభురాయా॥ వ॥ అవధరింపుము॥ శ్రీ
మహాదేవుండమ్మహాదేవికిట్లనియె నట్లాంజనేయుండు పరమసాంఖ్యరాజ
యోగసమాధివలసకెల్ల నిబ్రహ్మానందభరితాంతఃకరణుండైతనముందర
నున్న శ్రీసీతారామగురునింగనుంగొనియనేక సాష్టాంగదండప్రణామంబు
లాచరించినిటలతటఘటితాంజలిపుటుండై యిట్లనిసన్నుతించె॥

దండకము.

శ్రీరామరామా త్రిలోకాభిరామా పరంధామనిష్కామసంపూర్ణకామా
భుజగేంద్రాంతరంగాబ్ధిసోమాలసద్దివ్యనామావిరాజద్గుణస్తోమయుష్మత్ప్ర

కాశస్వరూపంబ వాచ్యంబచిత్యంబనంతంబసంగంబ ఖండంబబాధ్యంబబో ధ్యంబభేద్యంబవిచ్ఛేద్యమాద్యంతశూన్యంబజంబప్రమేయంబవిజ్ఞేయమ ద్వయమద్వంద్వమవ్యక్తమగ్రాహ్యమధ్యాత్మమేకంబరూపంబనాఖ్యంబర క్తం బశుక్లంబకృష్ణంబపీతంబపీనంబసూక్ష్మంబ దీర్ఘంబహ్రస్వంబబాహ్యంబ జం బక్షరంబవ్యయం బింద్రియాగోచరంబ ప్రతర్క్యంబని ర్దేశ్య మాద్యంబదృ శ్యంబకంపంబలక్ష్యంబ లిప్తంబశబ్దంబసంస్పర్శభూతంబరూపంబ సుస్వాదు గంధంబవాఙ్మానసప్రాప్యమై పూర్ణమైనిత్యమైసత్యమై సిద్ధమై బుద్ధమైముక్త మై శాంతమై కేవలంబై నిరాకారమై సచ్చిదానంద రూపాత్మమై తన్యమైస ర్వభూతోదరుదే హేంద్రియప్రాణహృద్బుద్ధ్యహంకారచిత్తాది దృశ్యప్రపం చంబునాదిత్యుఁడీవిశ్వమెల్లన్వెలింగింపగాఁజేయురీతింబ్రకాశింపగాఁజేయు గాఁసాక్షివై యాక సంబేకమెసర్వభాండంబులందంతటన్ లోపలన్వెల్పల న్నిండియున్నట్టులాకాశవాయ్వగ్నివార్భూమినానా విధాశేషభూతంబులం దంతటన్నిర్విలిప్తుండవై యుండికర్తృత్వభోక్తృత్వ మంతృత్వభర్తృత్వ హర్తృత్వముల్ నామరూపక్రియోపాధివర్ణాశ్రమంబుల్గుణంబుల్ వివేకా వివేకంబులున్శోకమోహంబులున్ లేకనీస్థూలసూక్ష్మాదులున్జాగరస్వ ప్నసుప్త్యాదులుం బంచభూతంబులుంబంచకోశంబులుం జూచుచున్నిర్వికా రుండవైనిర్వికల్పుండవై నిర్గుణబ్రహ్మమాత్రుండవై యొప్పునీదివ్యతత్త్వం బునీ సంభృతాం చత్కటాక్షంబు చేతం గనుంగొంటి దేవానమస్తేనమ స్తేనమస్తేనమః॥

అనిమఱియునిట్లనియె.

ఇంద్రవజ్రము॥విశ్వాంతరాడాసకవిశ్వమూర్తీ। విశ్వజ్ఞవిశ్వోదరవిశ్వ వంద్యా। విశ్వాత్మవిశ్వాతిగవిశ్వసాక్షీ। విశ్వాదివిశ్వేశ్వరవిశ్వరూపా॥ ఉ పేంద్రవజ్రము॥ నిరీశనిష్కారణనిర్వికల్పా। నిరీహనిర్వాణదనిర్వికారా। ని రామయానిర్గుణనిర్విశేషా। నిరంతరానందవినిశ్చితాత్మా॥పృథ్వీవృత్తము॥ చరాచరాకృతప్రపంచ మయసర్వసంసారభృ। త్క్షరాక్షరవిలక్షణా గతవి కారచిలక్షణా।పరాపరసనాతనాపరమపావనోద్యోతనా।పురాణపురుషోత్త మాపురుషపూర్ణవిద్వత్తమా ॥ భుజంగప్రయాతము॥ పరంధామదివ్యప్రభా వాభిరామా। పరాకాశసంపూర్ణభవ్యప్రకాశా। పరానందదేవాధిపావిశ్వ తుందా। పరానంద సచ్చిత్స్వభావాత్మరూపా॥ క ॥ మాయాప్రతిబిం బేశ్వర। మాయామయదివ్యదేహ మాయాతీతా। మాయా విమాయ

రూపా । మాయారహితాత్మతత్త్వమయజయరామా॥ ....
